


నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

శుక్రవారం 11 జులై 2025 | పేజీలు 8


# శిశువుల ఆరోగ్య సంరక్షణ పై శ్రద్ధ వహించాలి

## - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్:** శిశు గృహ లోని శిశువుల ఆరోగ్య సంరక్షణపై శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు గురువారం జిల్లా కేంద్రంలో మెట్టుగడ్డ సమీపంలో ఉన్న చిల్డ్రన్ హోమ్ నిర్మాణం.లో ఉన్న కొత్త భవనాన్ని, శిశు గృహ, డైట్ కాలేజీ లో నిర్మాణంలో ఉన్న కొత్త భవనం నిర్మాణమును ఎగ్జిబిషన్ ను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. నిర్మాణంలో ఉన్న చిల్డ్రన్ హోమ్ భవనాన్ని పరిశీలించి భవనం నిర్మాణం ప్రగతిని అడిగి తెలుసుకున్నారు.చిల్డ్రన్ హోమ్ భవనం ను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. శిశుగృహ ను సందర్శించారు.శిశు గృహ లో మెనూ ప్రకారం ఆహారం లేక పోవడం గమనించి కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.శిశు గృహ లోని పిల్లలు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని శిశు గృహ లోని శిశువులు, బాలల సంరక్షణలో విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ఆరోగ్య సంరక్షణలో ఎటువంటి నిర్లక్ష్యం వహించారధని అన్నారు.మెనూ ప్రకారం ఆహారం అందించాలని సూచించారు. అనంతరం డైట్ కాలేజీలో నూతన భవన నిర్మాణాన్ని పరిశీలించి నిర్మాణ పనుల ప్రగతి తెలుసుకున్నారు. డైట్ కళాశాల విద్యార్థినిలు ఏర్పాటు చేసిన ఒక రోజు ఎగ్జిబిషన్ కలెక్టర్ పరిశీలించారు.కలెక్టర్ వెంట జిల్లా మహిళా,శిశు,వయో వృద్దులు,దివ్యాం గుల సంక్షేమ శాఖ అధికారిణి జరీనా బేగం తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమందడి మండలంలో పంతుళ్లు కలెక్టర్ ఆదేశాలు పాటిస్తున్నారా...?

- విద్యాశాఖ ఉన్నత అధికారుల జోకుడుకు బ్రాండ్ అంబాసిడర్లుగా పంతుళ్లు..!
- పాఠశాల విధులకు ఎగనామం..?
- ఎంఈఓ సన్మానానికి ఉపాధ్యాయుల పరుగు...!



**పెద్దమందడి మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి.. పాఠశాలలకు వచ్చే విద్యార్థుల సంఖ్యను ఏడాదికి ఆ ఏడాది గణనీయంగా పెంచాలి.. అంకితభావంతో పనిచేసి ప్రభుత్వ పాఠశాలలపై ప్రజలకు ప్రజాప్రతినిధులకు నమ్మకం కలిగించాలి అనే విషయాన్ని ఇటీవల ప్రభుత్వ పాఠశాలలకు తనిఖీ కోసం వెళ్లిన జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ప్రభుత్వ ఉపాధ్యాయులను ఆదేశించారు. కానీ పెద్దమందడి మండలంలో కొన్ని పాఠశాలల్లో పనిచేసే ప్రభుత్వ ఉపాధ్యాయులు కలెక్టర్ ఆదేశాలను పాటిస్తున్నారా అనే ప్రశ్న తలెత్తుతుంది.. మండలంలో విద్యాధికారిగా ఇదివరకు పనిచేసిన బాణం విష్ణు కొన్ని కారణాలవల్ల ఇటీవల ఎంఈఓ బాధ్యతల నుంచి తప్పుకున్నారు. మండల పరిధిలోని బలిజపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలిగా పనిచేస్తున్న మంజులత కు జిల్లా విద్యాశాఖ అధికారులు పెద్దమందడి ఎంఈఓ గా బాధ్యతలు అప్పగించారు.. మంజులత గురువారం ఎంపీడీవో కార్యాలయంలో రిపోర్ట్ చేసి. ఎం ఆర్ సి కార్యాలయం ఎంఈఓ గా బాధ్యతలు స్వీకరించారు.. గురువారం ఉదయం 11:30 .. 12 గంటల మధ్యలో ఆమె ఎంఈఓ గా బాధ్యతలు తీసుకున్నారు ఈ కార్యక్రమానికి మండల పరిధిలోని వివిధ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులు పాఠశాలల్లో విధులను పక్కనపెట్టి ఎంఈఓ ను సన్మానించేందుకు ఎంఆర్సి ఎంపీడీవో కార్యాలయాలకు పరుగులు పెట్టడం చర్చనీయాంశంగా మారింది.. పెద్దమందడి మండల కేంద్రంలోని ఎమ్మార్సీ పక్కనే పాఠశాలల్లో ఉన్న పంతుళ్ళు వస్తె ఒక ఐదు పది నిమిషాల్లో మళ్లీ వారి పాఠశాలకు తిరిగి వెళ్లే అవకాశం ఉంటుంది కానీ మండలంలోని సుదూర గ్రామాల్లో ఉన్న పాఠశాలలను గాలికి వదిలేసి ఆ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు ఎంఈఓ సన్మానం కోసం పరిగెత్తుకొని రావడం పై మండల పరిషత్ కార్యాలయం దగ్గర ఉన్న కొందరు ప్రజాప్రతినిధులు ప్రజలు ఉపాధ్యాయుల పనితీరు ను బహటంగా విమర్శిస్తున్నారు.. వాస్తవంగా ఎంఈఓ ను సన్మానించాలంటే పాఠశాల సమయం పూర్తయ్యాక సన్మానించవచ్చు కానీ పాఠశాలలను గాలికి వదిలేయడమేంటనే చర్చ నడుస్తుంది .. ఉపాధ్యాయులు చదువు చెప్తారా... లేదంటే ఉన్నత అధికారులను జోకుతారా అనే విమర్శ ప్రజల నుండి వినిపిస్తుంది. ఉపాధ్యాయులు పాఠశాల సమయంలో ఎక్కడికి వెళ్ళవద్దు డిఇఓ అబ్దుల్ గని ప్రభుత్వ ఉపాధ్యాయులు పాఠశాల విధులకు హాజరైన రోజు పాఠశాల సమయం కాకుండా పాఠశాల సమయం పూర్తయ్యాక ఎక్కడికైనా వెళ్లవచ్చునని తమ దృష్టికి వస్తే చర్యలు తీసుకుంటామని డిఇఓ అబ్దుల్ గని తెలిపారు.






## రైతులు ఆర్థికంగా మెరుగుపడేలా ప్రభుత్వం అందిస్తున్న పథకాలను పూర్తిస్థాయి అవగాహన కల్పించాలి జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** రైతులు ఆర్థికంగా మెరుగుపడేలా ప్రభుత్వం అందిస్తున్న పథకాలను పూర్తిస్థాయి అవగాహన కల్పించి, ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకునేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు. ఐడీఓసీ సమావేశ మందిరంలో వ్యవసాయ మౌలిక సదుపాయాల రుణాలు,ఆయిల్ పామ్ సాగు,సంబంధిత వ్యవసాయ రుణాల అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,రైతుల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వ పథకాలు కీలకం కావడంతో, వాటిని ప్రతి రైతుకు చేరవేసి సద్వినియోగం చేసుకునేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. నానో సాంకేతికత ఆధారిత ఎరువుల వినియోగం ద్వారా తక్కువ పరిమాణంలో అధిక ప్రభావాన్ని పొందుతూ, మట్టిసారాన్ని కాపాడడం ద్వారా పంటల ఉత్పాదకతను పెంచాలని సూచించారు. చిన్న ఆహార ప్రాసెసింగ్ యూనిట్లను ప్రోత్సహించేందుకు 'ప్రధాన మంత్రి ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్' పథకం ద్వారా 35 శాతం వరకు పెట్టుబడిపై సబ్సిడీ లభిస్తుందని వివరించారు. వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధి పథకం ద్వారా రైతులు మరియు వ్యవసాయ సంస్థలు రూ.2 కోట్ల వరకు రుణాలను 3% వడ్డీ సబ్సిడీతో గోదాములు,కోల్డ్ స్టోరేజ్‌లు, ప్రాసెసింగ్ యూనిట్లు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి దోహదపడుతోందని తెలిపారు. వ్యవసాయ అధికారులు, పశుసంవర్ధక,మత్స్య శాఖ అధికారులు ప్రతి గ్రామ పంచాయితీ,రైతు వేదికల ద్వారా రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. రైతులకు సమాచారాన్ని సులభంగా అందించేలా బ్యాంకులు కూడా సహకరించాలని సూచించారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాలను ప్రతి రైతు ఉపయోగించుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఉద్యాన దర్శిని పుస్తకాన్ని విడుదల చేసి, ఇది రైతులకు ఉపయోగకరమైన మార్గదర్శకంగా నిలుస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి సక్రియ నాయక్, ఎల్.డి.యం శ్రీనివాస రావు, ఉద్యానశాఖ జాయింట్ డైరెక్టర్ రామలక్ష్మి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి అక్బర్,నాబార్డ్ అధికారులు మనోహర్ రెడ్డి, భుజంగ రావు,పశు సంవర్ధక శాఖ అధికారి వెంకటేశ్వర్లు, మత్య శాఖ అధికారి షకీలా భాను,మండల వ్యవసాయాధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నవంబర్ లోపు జిల్లా మహిళా సమాఖ్య భవన నిర్మాణం పూర్తి కావాలి - జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నవంబర్ నెల వరకు జిల్లా మహిళా సమాఖ్య భవన నిర్మాణ పనులను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. గురువారం సాయంత్రం జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం మలుపు దారి వద్ద( నూతన కలెక్టరేట్ బంగ్లా వెనక) రూ.5 కోట్ల వ్యయంతో కొనసాగుతున్న జిల్లా మహిళా సమాఖ్య భవన నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణ పనులు గడువులోపు పూర్తి కావాలంటే ఇంకా వేగంగా చేపట్టాలన్నారు. పిల్లర్ల దశలోనే పనులు ఉంటే ఎలాగని గుత్తేదారుని ప్రశ్నించారు. నిర్మాణ పనులను వారానికోసారి పర్యవేక్షించాలని డి ఆర్ డి ఓ మెగులప్ప, పంచాయతీరాజ్ ఈ ఈ హిర్యా నాయక్ కు ఆమె సూచించారు. అధికారులు దగ్గరుండి గుత్తేదారు పనులు త్వరిత గతిన చేసేలా చూడాలన్నారు. మహిళా సమాఖ్య భవన పనులతో పాటు వృత్తి నైపుణ్య అభివృద్ధి కేంద్రం పక్కన కొనసాగుతున్న హ్యాండ్లూమ్ భవన నిర్మాణ పనులను నెల రోజుల్లో పూర్తి చేయాలని కలెక్టర్ గుత్తేదారున్ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పీఆర్ డీఈ విలోక్, ఏ ఈ లు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ



**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రం యంకంపేట వీధిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ, చేసి లబ్ధిదారులకు భూమి కొలతలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ పెద్దలు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రావు, కాంగ్రెస్ పార్టీ మండలఅధ్యక్షుడు యజ్ఞేశ్వర్ రెడ్డి, మాజీ సర్పంచ్,సూర్యప్రకాశ్ రెడ్డి, ఎం. బాల్ రెడ్డి, లింగం,మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామపంచాయతీ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.56

## యోగా గురువు సురేష్ ను సందర్శించిన బిజెపి నాయకులు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట పట్టణంలో గురువారం బిజెపి నాయకులు యోగా గురువు సురేష్ ను ఘనంగా సన్మానించారు. బిజెపి కేంద్ర,రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు గురు పూర్ణిమ సందర్భంగా యోగా గురువును గురు సాక్షాత్ పరబ్రహ్మ స్వరూపం అని గురువును సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ,పట్టణ బిజెపి అధ్యక్షుడు పి.వినోద్ కుమార్,మాజీ అధ్యక్షుడు మిర్చి వెంకటయ్య,మండల బిజెపి అద్యక్షులు జ్యోతి సాయిబన్న,పట్టణ ప్రదాన కార్యదర్శులు వడ్డే దత్తు,నక్క సత్యనారాయణ,కార్యదర్శి మోగులప్ప, సైదప్ప,డీలర్ అశోక్,మల్లేష్, కూర్వ శీను,మణికంఠ,చేతన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి పల్లకి సేవ



**ఊట్కూర్, న్యూస్ :** మండల కేంద్రంలో గురు పౌర్ణమి పురస్కరించుకొని పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి పల్లవి సేవ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా పల్లకి సేవ కార్యక్రమాన్ని వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం వరకు కొనసాగించారు భక్తులు తిమ్మప్ప రోషనప్ప ఆధ్వర్యంలో వీరబ్రహ్మేంద్ర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు వితరణ చేశారు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో వీరబ్రహ్మేంద్రస్వామి భక్తమండలి సభ్యులు పాల్గొన్నారు.

## వడ్వాట్ గ్రామంలో ఘనంగా గురు పౌర్ణమి



**మాగనూరు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వడ్వాట్ గ్రామంలో గురువు నర్సిములు ఆధ్వర్యంలో ఆయన నివాసంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గురు పౌర్ణమి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం గురువు నర్సిములు మాట్లాడుతూ వ్యాస మహర్షి అవతరించిన రోజును గురువుల పూజ మహోత్సవము జరుపుకుంటామన్నారు. గురువు శిష్యులకు చెడు మార్గంలో పోకుండా సన్మార్గంలో నడిపే వాడే గురువు అని హిత బోధ చేశాడు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు నర్సిములు,రవీందర్,మాజీ ఎంపీటీసీ సుదర్శన్ గౌడ్, మరియు మల్లేష్, ఉప్పర్ పల్లి నర్సిములు, బొందలకుంట హన్మంతు,కురువ సాబెన్న, బైరంపల్లి భీమేష్, వాకిటి సాబయ్య, కనకప్ప, బుచ్చప్ప శివకుమార్ ,శ్యాము ,రాజు,నరసింహారెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జీపీని తనిఖీ చేసిన డీపీఓ



**మాగనూర్ మేజర్ న్యూస్ :** మండలంలోని కొత్తపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రెడ్డి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. నర్సరీ, పల్లె ప్రకృతి వనం, డంపింగ్ యార్డ్, క్రీడా ప్రాంగణము, వైకుంఠధామాని ఆయన పరిశీలించారు. ఆనంతరం కార్యాలయంలో పలు రికార్డు రిజిస్టర్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని పంచాయతీ కార్యదర్శి నర్సింహ రెడ్డి కి పలు సూచనలు సలహాలు సూచించారు. అదేవిధంగా గ్రామాల్లో పారిశుధ్యం, మంచినీటి వసతి, మురికికాలువలు ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరసింహారెడ్డి పాల్గొన్నారు.

## వైభవంగా అవధూత స్వామి పల్లకి సేవా



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా కేంద్రంలోని సద్గురు అవధూత నరసింహ స్వామి మఠంలో గురువారం గురు పూర్ణిమ వేడుకలను మఠం కమిటి ఆధ్వర్యంలో వైభవం గా నిర్వహించారు ఈసంద ర్భంగా విశేష గురుపూజ తో పాటు రుద్రాభిషేకం, బిళ్వా ర్చన,గురుపాదుక పూజ, పుష్పా లంకరణ మృత్యుం జయ గురు గాయత్రి మహా యజ్ఞం భజన సంకీర్తనలతో పల్లకి సేవా అనంతరం మహా మంగళ హారతి సర్వదర్శనం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ ఉత్సవంలో భక్తులు అశేషంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించా రు.అనంతరం అన్నప్రసద వితరణ నిర్వాహంచారు .ఈ కార్యక్రమంలో మఠం కమిటి సభ్యులు భక్తులు పట్టణ ప్రజ లు మహిళలు పాల్గొన్నారు.

## జాలాల్ పూర్ లో ఘనంగా గురుపౌర్ణమి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట మండలం జిలాల్పూర్ గ్రామంలో గురువారం బిజెపి నాయకులు ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు నిర్వహించారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు గురు పౌర్ణమి సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ లింగప్ప తాత గురువు ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నారాయణ పేట మండలం, పట్టణ అధ్యక్షులు పి.వినోద్ కుమార్ జ్యోతి సాయిబన్న , మాజీ సర్పంచులు సాయి బన్న, రామకృష్ణ, శివప్ప, నారాయణ రెడ్డి, శ్రీనివాసు లు, కార్తీక్,నక్క సత్యనా రాయణ, మహేంద్ర పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యలపై పి డి ఎస్ యు చలో కలెక్టరేట్




**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** విద్యారంగ సమస్యలను పరిష్కరించాలనీ డిమాండ్ చేస్తూ గురువారం పి డి ఎస్ యు ఆధ్వర్యంలో నారాయణ పేట లో చలో కలెక్టరేట్ నిర్వహించారు. పెండింగ్ లో ఉన్న 8000 కోట్ల స్కాలర్షిప్ , ఫీజు రియంబర్స్మెంట్ విడు దల చేయకుండా ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలలో ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయకుండా, ప్రభుత్వ విద్యా ప్రాధాన్యత ను మరిచిన కాంగ్రెస్ ప్రభుత్వం అనిపి.డి.ఎస్.యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.భాస్కర్, జిల్లా అధ్యక్షుడు ఎస్.సాయికుమార్ అన్నారు. నారాయణపేట జిల్లా కేంద్రం లో సెంటర్ చౌక్ నుంచి, సత్య నారాయణ చౌరస్తా, కొత్త బస్టాండ్ అంబేద్కర్ చౌరస్తా మీదగా, ప్రగతిశీల ప్రజాస్వా మ్య విద్యార్థి సంఘం ఆధ్వ ర్యంలో వేలాది మంది విద్యా ర్థులతో "చలో కలెక్టరేట్" నిర్వహించారు. కలెక్టరేట్ కు పోకుండా పోలీసులు అడ్డుకో వడంతో రోడ్డుపై బైఠాయించి విద్యార్థులు ఆందోళన చేపట్టా రు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అజయ్, ఉపాధ్య క్షులు గౌస్ , జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్ , జిల్లా కోశాధికారి మహేష్ , నాయకు లు గణేష్ ,సురేష్,రాజు, కృష్ణ,అంజి, పరశురాం , అక్షయ,అక్షిత,నవిత,అరుణ, వైష్ణవి, తీరు, విక్రమ్,గణేష్, కార్తీక్, జయశ్రీ, ప్రసాద్, రామచందర్, కృష్ణార్జున తో పాటు వివిధ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ మత్స్య రైతుల దినోత్సవం



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షులు కాంత్ కుమార్ ముదిరాజ్ ఆధ్వర్యంలో గురువారం జాతీయ మత్స్య దినోత్సవం పురస్కరించుకొని మత్స్య కారులు కేక్ కటింగ్ జరుపుకొని సంబరాలు చేసుకున్నారు ఈ సందర్భంగా అధ్యక్షులు కాంత్ కుమార్ మాట్లాడుతూ ముదిరాజులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని కోరారు. మక్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం జీవో నంబర్ 69 ద్వారా రాబోయే కాలంలో మన జిల్లాకు రిజర్వార్లు ఏర్పాటు కావడం ద్వారా మత్స్య సంపద పెరగడం మన జిల్లా వాసి మక్తల్ శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి మత్స్య శాఖ మంత్రి కావడం, నారాయణపేట నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ పర్ణిక రెడ్డి గార్ల సహకారంతో నారాయణపేట జిల్లా అభివృద్ధికి శుభసూచికంగా భావించవచ్చు అని అన్నారు త్వరలో చేప పిల్లల పంపిణీ టెండర్ల నోటిఫికేషన్ వస్తుందని ఈ సందర్భంగా అధ్యక్షులు కాంత్ కుమార్ తెలిపారుఈ కార్యక్రమంలో జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు సరాఫ్ నాగరాజు , జిల్లా మత్స్య శాఖ అధికారి ఎస్ ఏ రెహమాన్ జిల్లా మత్స్య శాఖ ఉపాధ్యక్షులు నీరటి నరసింహ నాయుడు జిల్లా మత్స్య శాఖ డైరెక్టర్లు శ్రీనివాస్ ,ఆనంద్ ,హనుమంతు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోనంగిరి హనుమంతు జిల్లా ఆర్టిఏ నెంబర్ పోశల్ రాజేష్ ,కాకర్ల భీమయ్య పట్టణ మత్స్య శాఖ అధ్యక్షులు వెంకటప్ప రాము , మారుతి పాల్గొన్నారు.

## దిష్టిబొమ్మలా ఉన్నా ఐమాక్స్ లైట్లు ..




**కోయిలకొండ మేజర్ న్యూస్:** మండలంలో ఉన్న రామన్నపల్లి తండా గ్రామపంచాయతీలో ఐమాక్స్ లైట్లు కొన్ని రోజులుగా దిష్టిబొమ్మలాగా దర్శనమిస్తున్నాయని టిఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు వాసు రాథోడ్ ఆరోపించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, గిరిజన తండాలో రాత్రి అయిందంటే వీధిలైట్లు లేకపోవడంతో చిమ్మ చీకటితో దర్శనమిస్తున్నాయని తెలిపారు. రాత్రి అయ్యిందంటే తండాలో లైట్లు లేకపోవడంతో భయాందోళనలతో గిరిజనులు జీవిస్తున్నారని తెలిపారు. అదేవిధంగా అసలే వర్షాకాలం వీధులలో పాములు ,చీడపురుగులు వంటివి దర్శనమిస్తున్నాయని తెలిపారు. చిన్నపిల్లల , వృద్ధులు రాత్రిపూట బయటికి వెళ్లాలంటే భయపడుతున్నారని తెలిపారు. గ్రామపంచాయతీలో ఉన్న సర్లగడ తండా, కలవలకుంట తండా లా గురించి పలమారు లు పంచాయతీ సెక్రెటరీ కి తెలియజేసిన పట్టించుకోవడంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మండల అధికారులు స్పందించకుంటే జిల్లా అధికారులకు ఫిర్యాదు చేస్తానని ఆయన తెలిపారు.

## పదర లో ముళ్లపదలను తొలగించిన గ్రామ పంచాయతీ సిబ్బంది.



**పదర. మేజర్ న్యూస్ :** పదర మండల కేంద్రంలో గురువారం నాడు గ్రామపంచాయతీ సిబ్బంది ముళ్లపదలను తొలగించారు. ప్రస్తుతం దోమలు పెరిగి సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున ముళ్ళ పొదలను చెత్తాచెదారాన్ని తొలగించి పరిశుభ్రం చేశారు. అదేవిధంగా ప్రతిరోజు తడి చెత్త పొడి చెత్త వేరు చేసి ట్రాక్టర్ ద్వారా తీసుకుపోయి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుతున్నారు. అయితే వారు కనీస వేతనాలకు నోస్కోలేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనికి తోడు సకాలంలో జీతాలు చెల్లించడం లేదు సంబంధిత అధికారులు స్పందించి నెలనెల వేతనాలు వచ్చే విధంగా అవసరమైన చర్యలు తీసుకోవాలని గ్రామపంచాయతీ సిబ్బంది విజ్ఞప్తి చేస్తున్నారు.

## మాజీ ఉపసర్పంచ్ ను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**అడ్డాకుల, మేజర్ న్యూస్:** ఇటీవల బైపాస్ సర్జరీ చేసుకున్న అడ్డాకుల మండల కేంద్రానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ గంగుల శ్రీనివాస్ రెడ్డిని గురువారం అడ్డాకులలో ఉమ్మడి అడ్డాకుల మండల కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు.

## అలరించిన ఇందిరా మహిళా శక్తి సంబరాలు



**మక్తల్ మేజర్ న్యూస్ :** జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ డిఆర్డిఓ ఆధ్వర్యంలో జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు గురువారం ఉదయం మండల పరిధిలోని జక్లేర్ లో ఇందిరా మహిళా శక్తి సంబరాలను అద్భుతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళాకారులు పాటలు పాడుతూ నృత్యాలు ప్రదర్శిస్తూ ప్రతి మహిళ మహిళా సంఘం ద్వారా ఆర్థికంగా సామాజికంగా ఎదగాలని తద్వారా కుటుంబంలో సుఖశాంతులు ఉండేలా కృషి చేయాలని తెలియజేశారు.కుటుంబంలో ఉన్న కిశోర బాలికలు పదవ తరగతి 12వ తరగతి పాసైన పిల్లలు ఆర్థికంగా ముందుచూపుతో మహిళా సంఘాలుగా ఏర్పడచ్చని చెప్పారు .నేడు ప్రభుత్వం కిశోర బాలికల ద్వారా పొదుపు ఏర్పాటు చేస్తుంది.విడిపోయిన సంఘాలు ఏ గ్రేడ్ కు చేరుకుంటే వడ్డీ లేని రుణాలను ప్రభుత్వం అందిస్తుందని చెప్పారు.సంఘంలో ఉన్న మహిళ ఇన్సూరెన్స్ చేసుకుంటే రెండు లక్షల వరకు బీమా వర్తిస్తుందని అలాగే ప్రమాదం జరిగినప్పుడు 10 లక్షలు కుటుంబాన్ని ఆదుకుంటాయని చెప్పారు.ఈ కార్యక్రమంలో కళాకారులు ఇందిరా మహిళా శక్తి సంబరాల సందర్భంగా ప్రతి మహిళ చైతన్యమైతే కుటుంబం బాగుపడుతుందని చేయి చేయి కలపాలి వెలిగెత్తి చాటాలి, అనే పాటల ద్వారా మహిళలను చైతన్యపరిచారు.ఈ కార్యక్రమంలో ఆయా మండలాల ఏపీఎంలో సీసీలు లీడర్లు బుక్కీపర్లు మహిళలు తదితరులు కళాకారులు రవిశంకర్, కిరణ్,ఎర్ర బాలయ్య, అరుణ సుగుణ పాల్గొన్నారు.

## రక్తదానం ప్రాణదానం చేసి ప్రాణదాతలుగా నిలవండి - కలెక్టర్, ఎమ్మెల్యే




**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** రక్తదానం చేసి ప్రాణ దాతలుగాఆదర్శంగా నిలవాలని ఎమ్మెల్యే డాక్టర్ పర్ణిక రెడ్డి, జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్అన్నారు,గురువారం గురు పూర్ణిమ సందర్భం గా స్నేహ మిత్ర మండలి ఆధ్వర్యంలో షిరిడి సాయి మందిరంలో జరిగిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే శ్రీమతి పర్ణిక రెడ్డి ప్రారంభించారు. గత 9 సంవత్సరాలుగా రక్తదాన శిబిరాన్ని విజయవం తంగా నిర్వహిస్తున్న 1985 - 87 ఇంటర్మీడియట్ బ్యాచ్ కు చెందిన స్నేహ మిత్ర మండ లి సభ్యులను అభినందించా రు, రక్తదాన శిబిరాన్ని సంద ర్శించిన జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ రక్తదాతలను అభినందించారు. ప్రస్తుత స్థితులలో రక్తదానం చేయవలసిన అవసరాన్ని గుర్తు చేశారు. ఈ రక్తదాన శిబిరాన్ని సందర్శించిన మక్త ల్ మాజీ ఎమ్మెల్యే రామ్మోహ న్ రెడ్డి మాట్లాడుతూ రక్తదాన కార్యక్రమాలను సామాజిక కార్యక్రమాలను నిర్వహిస్తున్న స్నేహ మిత్ర మండలి సభ్యుల ను అభినందించారు,ఈ శిబి రంలో 74 యూనిట్ల రక్తం రక్త దాతల నుండి సేకరించినట్లు స్నేహ మిత్ర మండలి సభ్యులు డాక్టర్ డి మదన్రెడ్డి ,డాక్టర్ బాలాజీ సింగాడే తెలిపారు. ఈ కార్యక్రమంలో మిత్ర మండలి సభ్యులుడి మల్లేష్, టౌన్ బిల్డర్ సిద్ది వెంకట్ రాములు, గుత్తి రమేష్, సైద ప్ప ,గోపాలకృష్ణ ,జగన్నాథ్, విజయ్ కుమార్, చంద్రశేఖర్ రెడ్డి, ఏ. ఎస్సై ఆంజనేయు లు, తరుణ్ రామ్ ,మిర్చి వెంకటయ్య ,కాశ్మీర్ హను మంతు,షిరిడి సాయి హను మాన్ మందిరం సభ్యులు బాలాజీ సతీష్, దిలీప్ కుమా ర్ ,నందు పటేల్ ,ఇండియన్ రెడ్ క్రాస్ అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంధత్వ నిర్మూలనే లక్ష్యం

**- ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి.**



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** అంధత్వ నిర్మూలనే లక్ష్యమని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తెలిపారు. కల్వకుర్తి పట్టణంలోని సికెఆర్ గార్డెన్ లో ఐక్యత ఫౌండేషన్, శంకర నేత్రాలయ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరం ఆరవ రోజు విజయవంతంగా జరిగింది. ఈ వైద్య శిబిరంలో దాదాపు 79 మందికి కంటి శుక్లాల సర్జరీలు వైద్యులు దిగ్విజయంగా పూర్తి చేశారు, ఆరవ రోజు 1100 మందికి పైగా కంటి శిబిరాన్ని సందర్శించగా అందులో 700 కి పైగా కంటి పరీక్షలు నిర్వహించారు, 450 కి ఉచిత కంటి అద్దాలను పంపిణి చేశారు,ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి వైద్య శిబిరంలో సందర్శించి మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా సంపూర్ణంగా అంధత్వ నిర్మూలనకై కృషిచేస్తున్నామన్నారు, ప్రతి మండల కేంద్రంలో ఉచిత కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని, ప్రస్తుతం కల్వకుర్తి పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన ఈ ఉచిత శిభిరం సేవలు పెద్ద ఎత్తున పేద ప్రజలకు చేరువైతున్నాయన్నారు, ఇప్పటివరకు ఆరు రోజులుగా 5000మంది శిబిరాన్ని సందర్శించగా వారిలో 2600 మందికి పైగా ఉచిత కంటి పరీక్షలు నిర్వహించామని సుంకిరెడ్డి పేర్కొన్నారు, వాటిలో 170 మంది పేషెంట్లను కంటి శుక్లాల సర్జరీకి ఎంపిక చేశామని, వీరిలో 79 మంది పేషెంట్లకు విజయవంతంగా సర్జరీలు పూర్తి చేశామని సుంకిరెడ్డి వెల్లడించారు, 2వేలకు పైగా ఉచిత కంటి అద్దాలు పంపిణీ చేశామని సుంకిరెడ్డి రాఘవేంద్ర రెడ్డి పేర్కొన్నారు, ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని కంటిలోపం ఉన్న ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సుంకిరెడ్డి కోరారు, ఈ కార్యక్రమంలోఐక్యత ఫౌండేషన్ సభ్యులు శ్రీరాములు, గణేష్, రఘు, యాదయ్య, శ్రీపతి, శేఖర్, శ్రీను, నాగిళ్ల శివ, కళ్యాణ్ తదితరులు ఉన్నారు.

## కబ్జాకు గురైన ప్రభుత్వ భూములను స్వాధీనపరచుకుంటాం...!

**- బాలానగర్ లో ప్రభుత్వ భూములను పరిశీలించిన అధికారులు...**

**- ప్రభుత్వ భూములను అధికారులు కాపాడుతారా..!**

**- అధికారుల నిర్ణయం కోసం ఎదురుచూస్తున్న బాలానగర్ ప్రజలు...?**



**బాలానగర్ మేజర్ న్యూస్ :** బాలానగర్ గ్రామంలో ప్రభుత్వ భూములను అధికారులు కాపాడుతారా ? లేదా అని అధికారుల నిర్ణయం కోసం బాలానగర్ గ్రామ ప్రజలు ఎదురుచూస్తున్నారు బాలానగర్ మండల కేంద్రంలో విలువైన ప్రభుత్వ భూములను కొంతమంది కబ్జా చేసినట్లు మహబూబ్ నగర్ కలెక్టరేట్ ప్రజావాణిలో బాలానగర్ గ్రామస్తులు చేసిన ఫిర్యాదు మేరకు ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం బాలానగర్ మండల రెవెన్యూ అధికారులు మరియు బాలానగర్ ఇరిగేషన్ ఏఈ ఆధ్వర్యంలో ప్రభుత్వ భూములు కబ్జాకు గురైన ప్రాంతాలను పరిశీలించడం జరిగిందని తాహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. గురువారం ఈ మేరకు ఇరిగేషన్ ఏఈ నర్సింలు సర్వేర్ జుబేర్ ఆర్ ఐ ఇనాయత్ అలీ తదితర అధికారులు బాలానగర్ మండల కేంద్రంలోని సర్వే నెంబర్ 1, సర్వేనెంబర్ 84 లాలో కబ్జాకు గురైన ప్రభుత్వ భూములను ప్రాథమికంగా పరిశీలించడం జరిగిందని త్వరలో ప్రభుత్వ భూములను సర్వే చేయించి స్వాధీనం చేసుకుంటామని తహసిల్దార్ తెలిపారు. బాలానగర్ గ్రామంలో కబ్జాకు గురైన భూములను అధికారులు స్వాధీనం చేసుకొని గ్రామస్తులు చేస్తున్న పోరాటానికి ! న్యాయం చేస్తారా! లేదా వేచి చూడాలి.

## గాంధీనగర్ చేనేత కార్మికులకు ఇండ్ల పట్టాలు ఇవ్వాలనీ కలెక్టర్ కు వినతి పత్రం



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** పట్టణంలో చేనేత సహకార సంఘం 1951సంవత్సరంలో ఏర్పడిందిదాదాపు 4265 కార్మికులు పనిచేస్తున్నారని మాస్ లైన్ పార్టీ నాయకులు శ్రీనివాసులు , టీ యు సి ఐ జిల్లా నాయకులు నర్సింహ అన్నారు గాంధీనగర్ కాలనీకి చెందిన చేనేత కార్మికులకు సంఘం తరపున వంద మందికి ఇండ్లు నిర్మించి , చేనేత పనిముట్లు ఇచ్చి కాలనీ నిర్మించారన్నారు ఇంటి రిజిస్ట్రేషన్ పట్టాలు లేక కార్మికులు ఇబ్బంది పడుతున్నారు వెంటనే ఇండ్ల పట్టాలను వెంటనే ఇప్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు చేనేత పై ఆధారపడి జీవిస్తున్న కార్మికులను పేర్లను సొసైటీ నుండి తొలగించడం అన్యాయమన్నారు. ఇప్పుడున్న సహకార సంఘంలో 72 సభ్యులు మాత్రమేఉన్నారని పట్టణంలో వందలాది మంది కార్మికులు చేనేత వృత్తిని నమ్ముకొని మొగ్గలు నేస్తున్న కార్మికులకు జౌళి శాఖ అధికారి ఎ.డి వెంటనే సహకార సంఘం సభ్యత్వాన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో చేనేత కార్మికులను కూడగట్టుకొని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు గాంధీనగర్ కు చెందిన చేనేత కార్మికులకు వెంటనే ఇండ్ల పట్టాలు ఇప్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ప్రభుత్వ పరిహారం ఆమోదయోగ్యం కాదు



**నారాయణ పేట జిల్లా ప్రతి నిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట కొడంగల్ ప్రాజెక్ట్ క్రింద భూములు కోల్పోతున్న రైతులకు ప్రభుత్వం మార్కెట్ రెట్ ను దృష్టిలో పెట్టుకుని పరిహారం అందివ్వాలని భూనిర్వాషితులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.స్థానిక ఎస్ఆర్ పంక్షన్ హాల్ లో జరిగిన భూనిర్వాశిత రైతుల సమావేశంలో జిల్లా గౌరవ అధ్యక్షులు జి వెంకట్రామారెడ్డి,జిల్లా కన్వీనర్ మచ్చందర్ గౌడ్ లు మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు రైతులను భయపెట్టి ,ప్రలోభ పెట్టి భూములు తీసుకోవాలను కోవడం సరైన పద్ధతి కాదన్నారు. భూముల ధరలు బయట ఎకరం ముప్పై లక్షల నుండి కోటి రూపాయలవరకు నడుస్తుంది దీన్ని దృష్టిలో పెట్టుకుని 2013చట్ట ప్రకారం మూడింతలు కలిపి ధర నిర్ణయించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం పదమూడు,పద్నాలుగు లక్షలు ఇస్తామనడం ఆమోదయోగ్యం కాదన్నారు. ప్రభుత్వం ఎక్కడైనా ఈరేటుకు భూమి కొనుగోలు చేసి చూయించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా రైతులకు ఆమోదయోగ్యమైన పరిహారం ఇవ్వాలని కోరారు. సమావేశంలో పాల్గొన్న రైతులు సరైన పరిహారం ఇవ్వకపోతే భూములు ఇచ్చేప్రసక్తే లేదన్నారు. సమావేశంలో భూనిర్వాషితుల సంఘం జిల్లా నాయకులు గోపాల్,అంజిలయ్య,మహేష్ కుమార్,రైతులు ధర్మరాజు, లక్ష్మికాంత్, కేశవ్,నారాయణ, నర్శిములుగౌడ్,సంతోష్ పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

నేను ముస్తాక్ పాషా తండ్రి చున్నుమియా తల్లి మహబూబ్బీ తేదీ 20/10/1998 అడ్రస్ గ్రామం ఇసంపల్లి మండలం కౌకుంట్ల జిల్లా మహబూబ్ నగర్ పిన్ కోడ్ 509219 ఫోన్ 9110533530

## అమరచింత ఎంపీడీవో గా శ్రీరామ్ రెడ్డి



**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మండల ప్రజాపరిషత్ అధికారిగా శ్రీరామ్ రెడ్డి గురువారం బాధ్యతలను స్వీకరించారు. ఇంతకుముందున్న ఎంపీడీవో చెన్నమ్మ నాగర్ కర్నూల్ కు బదిలీ అయినట్లు తెలిపారు. బదిలీపై వెళ్తున్న ఎంపీడీవో చెన్నమ్మకు కార్యాలయ సిబ్బంది ఘనంగా వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించి సత్కరించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవో శ్రీ రామ్ రెడ్డికి స్వాగతిస్తూ సత్కరించారు. మండల పరిధిలోని ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని శ్రీరామ్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ నరసింహయ్య, ఏపీఓ రఘుపతి రెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్లు బాలరాజు, మల్లికార్జున్, ఈసీలు రఘు, సమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలలో గెలుపే లక్ష్యం గా ముందుకు సాగాలి, గంధం ప్రవీణ్ కుమార్



**రేవల్లి మేజర్ న్యూస్ :** రేవల్లి మండలంలోని బండారాయిపాకుల గ్రామంలో బీజేపీ పార్టీ మండల ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది.రాబోయే స్థానిక ఎలక్షన్ల దృశ్య పార్టీ బలోపేతానికి చేయబోయే కార్యక్రమాలు చర్చించడం జరిగింది. రాబోయే ఎన్నికలలో మండలంలో తప్పనిసరిగా విజయందుందుభి మోగించాలని బీజేపీ పార్టీ మండల ఇన్చార్జ్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు గంధం ప్రవీణ్ కుమార్ కోరారు.బండారాయిపాకుల గ్రామంలో భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలు , లక్ష్యాలు , ప్రజల్లోకి బలంగా తీసుకుపోయే విధంగా స్థానిక యువకులు పార్టీ నాయకులు కలిసికట్టుగా పార్టీ జెండా దిమ్మె ఏర్పాటు చేసుకోవాలని నిర్ణయించుకుని స్థలాన్ని పరిశీలించడం జరిగిందని బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ మాచర్ల అజయ్ గౌడ్ చెప్పారు . ఈ కార్యక్రమంలో మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడు జమ్ములు , మండల కోశాధికారి పులస పవన్ ,రామకృష్ణ , ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

### గురుపౌర్ణమి వేడుకల్లో పాల్గొన్న బి.యస్.కేశవ్



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** పట్టణంలోని గాంధీ చోక్ సమీపంలో గురుపౌర్ణమి సందర్భంగా సాయిబాబా మందిరంలో బి.యస్.కేశవ్‌తో ఆలయ అర్చకులు స్వామి వారికీ ప్రత్యేక పూజ కార్యక్రమాలు,పాలాభిషేకం చేయించి మహా మంగళహారతి స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి తమ మొక్కులు చెల్లించుకున్నారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో గ్రీన్ ఇండియా



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలో శ్రీ చైతన్య పాఠశాలలో గ్రీన్ ఇండియా కార్యక్రమంలో భాగంగా నిరంతరం స్వధర్మాన్ని ధర్మసూక్ష్మాన్ని బోధిస్తు విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దే గురువుల ప్రాశస్తం గురించి మరియు వ్యాస మహర్షి గురించి తెలియపరుస్తు పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయరత్నం మరియు శ్రీనివాస్ రెడ్డి విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. వన సంరక్షణ మరియు పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతను తెలియజేస్తూ భావితరాల భవిష్యత్తుకు చెట్లే ఆధారమని వాటిని రక్షించడం మన అందరి బాధ్యతని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

### ఇందిరమ్మ ఇంటి నిర్మాణం భూమి పూజలో పాల్గొన్న నాయకులు



**అడ్డాకుల, మేజర్ న్యూస్:** అడ్డాకుల మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారురాలు చంద్రకళ గురువారం నిర్వహించిన ఇంటి నిర్మాణం పూజ కార్యక్రమంలో అడ్డాకుల ఉమ్మడి మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం లబ్ధిదారులకు అండగా ఉంటుందని అన్నారు.

## భారత గురుపరంపర సంస్కృతి, సాంప్రదాయాలు ప్రపంచానికే ఆదర్శం:

**- బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ**



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** బిజెపి రాష్ట్ర పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ నారపరాజు రామచంద్రరావు పిలుపుమేరకు గురుపౌర్ణిమ సందర్భంగా జిల్లా కేంద్రం లోని ఎన్టీఆర్ లలిత కళాతోరణం లో జిల్లా అధికార ప్రతినిధి గురుపౌర్ణిమ కార్యక్రమ జిల్లా కన్వీనర్ పెద్దిరాజు ఆధ్వర్యంలో సంప్రదాయ,సాంస్కృతిక కళల, కవులు,ఉత్తమ ఉపాధ్యాయులు, కళాకారులు,సాహితీవేత్తలు మరియు మార్షల్ ఆర్ట్స్ శిక్షకులను ఘనంగా సత్కరించడం జరిగింది. గురు పూర్ణిమ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు, మన పరంపర ప్రపంచానికి ఆదర్శమని గురుపూజోత్సవం సందర్భంగా వ్యాస మహర్షిని మనందరం పూజిస్తున్నము. గురువు లేకుండా శిక్షణ లేదు చీకటిని పారద్రోలి వెలుగుని ఇచ్చేవారు జ్ఞానోదయాన్ని కల్పించేవారు గురువు మనలను ఈ స్థాయిలోకి తీసుకొచ్చిన గురువులను స్మరించుకోవడం వారిపట్ల కృతజ్ఞత భావంతో ఉండడం చాలా ముఖ్యమని పేర్కొన్నారు. సంపదకంటే విలువలను గొప్పగా భావించే సమాజంలో ఇప్పుడు డబ్బు, ఆస్తులే కేంద్ర బిందువు అయ్యాయని తాగుడికి డబ్బులు ఇవ్వలేదని జన్మనిచ్చిన తల్లిని మందలించిన ఖర్మానికి తండ్రిని చంపేస్తున్నారని ఆడపిల్లలు కూడా తండ్రులను చంపుతున్న సంఘటనలు హృదయాన్ని కలచి వేస్తున్నాయని ఈ గురు పరంపర మన సంస్కృతి సాంప్రదాయాలను సమున్నతంగా, సంపూర్ణంగా నిలుపుకోకపోతే మరింత వికృతచేష్టలతో మానవ జీవితాలు అసహ్యించుకునేలా తయారవుతుందని అందుకే మనం వృత్తిలో ఎంత బిజీగా ఉన్నా సంపాదన మరియు కుటుంబ పోషణ ఎంత ముఖ్యమో అనాదిగా వస్తున్న పరంపరను కాపాడుకోవడంలో విఫలం అయితే మానవ జీవితం కలంకం అవుతుందని కాబట్టి దానిని కాపాడుకోవడం ప్రతి పౌరుని బాధ్యతగా భావించాలని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న రాజకీయ నాయకులు పదవే పరమావధిగా కాకుండా ప్రజలే పరమావధిగా పీపుల్ ఓరియెంటెడ్ పాలిటిక్స్ గా ఉండాలని ఇంజనీర్ ఫెయిల్ అయితే బ్రిడ్జి కూలిపోతుంది కానీ ఒక రాజకీయ నాయకుడు ఫెయిల్ అయితే సమాజం కూలిపోతుంది. సన్మాన గ్రహీతల పేర్లు. అయిందాల ఓంకార్ యోగా గురువు. అనంతప్ప గణితావధాని,జాతీయ ఉత్తమ ఉపాధ్యాయులు. పలుస శంకర్ గౌడ్ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులు. నీరాజాదేవి కూచిపూడి శిక్షకులు. శ్రీదేవి సంగీత శిక్షకులు. నాయకంటి నరసింహ శర్మ సాహితీవేత్త పాండురంగయ్య గాయకులు %�ды% ధ్యానం గురువు దప్పు స్వామి,శివలింగం జానపద కళాకారులు.జి.టి.కృష్ణ పెయింటింగ్%�ды% ఆర్ట్స్ కళాకారులు. శేఖర్,మహేష్ యాదవ్, శివకృష్ణ యాదవ్%�ды% వరుణ్ మార్షల్ ఆర్ట్ శిక్షకులు.కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబిరెడ్డి వెంకటరెడ్డి మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ఆర్ లోకనాథ్ రెడ్డి బిజెపి రాష్ట్ర నాయకులు మున్నూరు రవీందర్ జిల్లా ఉపాధ్యక్షులు ఏ.సీతారాములు బి. కుమారస్వామి ఆర్.వెంకటేశ్వర్ రెడ్డి కార్యక్రమ కో కన్వీనర్ యువమోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కదిరే మధు, జిల్లా అధికార ప్రతినిధి తిరుమలేష్, మాజీ పట్టణ అధ్యక్షులు బచ్చు రాము, జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటేష్ నాయుడు, పట్టణ మాజీ ప్రధాన కార్యదర్శి సూగూరు రాము, పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి నల్లవోతుల అరవింద్ హిందు వాహిని మాజీ జిల్లా అధ్యక్షుడు మందరాజు ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కాటమణి కృష్ణ గౌడ్ మామిళ్ళపల్లి రాయన్న ఉపేందర్ యాదవ్ చంద్రశేఖర్ బిస్తి శివ కడమంచి శివ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి



**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మున్సిపాలిటీలో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గురువారం పురపాలక కార్యాలయ మేనేజర్ కు వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి జిఎస్. గోపి మాట్లాడుతూ అమరచింత పట్టణంలో 20 వేల జనాభా కలిగి ఉన్నదనీ తెలిపారు. కాగా పట్టణంలోని 10 వార్డులలో 85 మందిని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని వివరించారు. కానీ అందులో 29 మంది లబ్ధిదారులను రద్దు చేస్తూ 56 మంది లబ్ధిదారులను గుర్తించడం సరి అయింది కాదని ఆయన ఆందోళన చెందారు. పట్టణంలో ఇండ్లు లేక ఉమ్మడిగా ఒక్క ఇంట్లో జీవనం సాగిస్తున్న పేదలు చాలామంది ఉన్నారని పేర్కొన్నారు. అనేక ఏండ్లుగా అద్దె ఇండ్లలో నివాసం ఉంటూ నిరుపేదలు చాలా ఇబ్బందులను పడుతున్నారని ఆయన విచారం వ్యక్తం చేశారు. రద్దు చేసిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు విచారణ చేసి ప్రొసిడింగ్లను వెంటనే ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా అర్హులైన పేదలకు అందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయుటకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు జలగరి రాములు, వెంకటేష్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కమిటీల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించాలి:

**- మండల స్థాయి, గ్రామస్థాయి, బూతు స్థాయి కమిటీలను వెంటనే ఏర్పాటు చేసుకోవాలి:కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి**



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లావ్యాప్తంగా ప్రతి గ్రామంలోనూ మండలంలోనూ త్వరితగతిన మండల స్థాయి గ్రామస్థాయి బూతు స్థాయి కమిటీలను ఏర్పాటు చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి పేర్కొన్నారు. గురువారం వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన జిల్లా మహిళా ప్రత్యేక సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సాధికారత కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టిందని వాటిని గ్రామాలలో పూర్తిస్థాయిలో అమలయ్యేందుకు మహిళలు కృషి చేయాలని ఆమె సూచించారు.స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో స్వయం ఉపాధి కోసం అనేక అవకాశాలు ఉన్నాయని వినియోగించుకోవాలని ఆమె అన్నారు.గ్రామాలలో ముందుకెళ్లాలంటే ముందుగా కమిటీలు పూర్తి చేసుకోవాలని కమిటీల ఏర్పాటు పై ప్రతి ఒక్కరు దృష్టి సారించాలని సూచించారు.రానున్న లోకల్ బాడీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మహిళా సంఘాలకు ప్రధాన పాత్ర ఉంటుందని ప్రతి ఒక్కరూ చురుగ్గా పాల్గొనాలని ఆమె కోరారు.కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసే ప్రతి మహిళకు ప్రత్యేక గుర్తింపు ఉంటుందన్నారు.కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మూడవ అనిత, చిన్నంబావి అధ్యక్షురాలు అనూష, ఆత్మకూర్ అధ్యక్షురాలు విజయ, వనపర్తి మాజీ కౌన్సిలర్లు, రమాదేవి పద్మ, విజయ లక్ష్మి, జయసుధ, సత్యమ్మ , మహిళలు పాల్గొన్నారు.

## తిరుమల తిరుపతి దేవస్థానంలో భజనలు చేసిన రామాపురం గ్రామ భక్త మండలి



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండల పరిధిలోని రామాపురం గ్రామ శివకేశవ భజన మండలి భక్తులు గురువారము తిరుమల తిరుపతి దేవస్థానంలో భజనలు చేశారు. గురు పౌర్ణమి సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానంలో అఖండ హరినామ సంకీర్తనలో భాగంగా శివ కేశవ భజన మండలి భక్తులు భజన చేసినట్టు, తిరుమలలో జరిగే అఖండ హరినామ సంకీర్తనలు ప్రతి సంవత్సరము నియమ నిష్టతతో స్వామివారి సన్నిధిలో భజనలు చేస్తామని అక్కడ భజనలు చేయడం వల్ల తమ జీవితం ధన్యమైనట్లు భావిస్తామని, ఈ భజన మండలి లో రామాపురం గ్రామానికి చెందిన 15 మంది భక్త మండలి భక్తులం భజన చేస్తామని, స్వామివారి దగ్గర భజన చేయడం వల్ల తమ మనసు పులకిస్తుందనీ ఈ సందర్భంగా భజన భక్తులు అన్నారు. రామాపురం గ్రామ శివ కేశవ భజన మండలి భక్తులు తిరుమల తిరుపతిలో భజనల్లో చేయడం వల్ల తమ గ్రామ కీర్తి, ప్రతిష్టలు తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్ లో కూడా పాగుతాయని భజన చేసిన బృందానికి ఈ సందర్భంగా గ్రామంలో ఉండే ప్రజలతో పాటు మండల తాలూకా జిల్లా స్థాయి ప్రజలు ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీ కాళికాదేవి దేవాలయంలో ఘనంగా చండీ హెూమం

**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని శ్రీ కాళికాదేవి దేవాలయంలో ఘనంగా చండీ హెూమం నిర్వహించారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని సకాలంలో వర్షాలు కురవాలని పాడిపంటలు సమృద్ధిగా పండాలని కోరుతూ గురు పౌర్ణమి సందర్భంగా శ్రీ కాళికాదేవి దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి చండీ హెూమం నిర్వహించారు. ఆలయ అర్చకులు కృష్ణ చారి ఆధ్వర్యంలో వేద పండితుల వేదమంత్రోచ్ఛారణల మధ్య చండీ హెూమాన్ని నిర్వహించి పూర్ణాహుతి గావించారు. పూజల అనంతరం భక్తులందరికీ అన్న ప్రసాదం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు.



## బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి

**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో బాలకార్మిక వ్యవస్థను నిర్మూలనే లక్ష్యంగా ఆపరేషన్ ముస్కాన్-11 కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా బాలల సంరక్షణ కౌన్సిలర్ సురేష్ మరియు ఎస్ఐ సయ్యద్ లాయక్ అలీ తెలిపారు, మండల కేంద్రంలో కిరణం షాపులు, వెల్డింగ్ మరియు బైక్ మెకానిక్ షాపులు, హెూటల్ తనిఖీ చేశారు, ఒక బైక్ మెకానిక్ షాప్ పని లో ఉన్న ఒక అబ్బాయి ని గుర్తించి రెస్క్యూ చేసి చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరు పరిచాము అని తెలిపారు. ఈ కార్యక్రమలో బాలల సంరక్షణ కౌన్సిలర్ సురేష్, ఎస్ఐ సయ్యద్ లాయక్ అలీ, కానిస్టేబుల్ నరేష్, చైల్డ్ లైన్ సిబ్బంది కళావతి పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీ తిమ్మప్ప స్వామి కళ్యాణం

**మల్దకల్ మేజర్ న్యూస్:** కలియుగ ప్రత్యక్ష దైవం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో గురు పౌర్ణమి సందర్భంగా శ్రీనివాసుని కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు వేదమంత్రాలతో శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసుని కళ్యాణాన్ని కనుల పండుగగా నిర్వహించారు. ఐజ పట్టణానికి చెందిన నవీన్ పర్ణిక దంపతులు కళ్యాణం జరిపించారు. ఈ సందర్భంగా దేవాలయానికి వచ్చిన భక్తులకు దేవాలయం తరపున అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్వారి అరవిందరావు చంద్రశేఖర రావు అర్చకులు మధుసూదనాచారి రవి వాల్మీకి పూజారులు పాల్గొన్నారు.



## పాఠశాలల సందర్శనలో భాగంగా విద్యార్థుల ముఖ హాజరును (ఎఫ్ఆర్ఎస్)ను పరిశీలించిన ఎంఈఓ రవీంద్రబాబు

**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మన్నపురం ప్రాథమికోన్నత పాఠశాలను ప్రార్థన సమయానికి మండల విద్యాశాఖ అధికారి హాజరు కావడం జరిగింది. సందర్శనలో భాగంగా పాఠశాలలోని విద్యార్థుల "ముఖ హాజరు" ( ఎఫ్ఆర్ఎస్) ను పర్యవేక్షించడం జరిగింది. అలాగే మధ్యాహ్న భోజనము వంటలను శుభ్రంగా చేయాలని, మధ్యాహ్నం భోజనం మెనూ ప్రకారము విద్యార్థులకు అందించాలని, వేడివేడిగా ఆహార పదార్థాలు వండి ఇవ్వాలని, వారానికి మూడు గుడ్లు కచ్చితంగా విద్యార్థులకు అందజేయాలని తెలియజేయడం జరిగింది. పాఠశాల యొక్క పరిసరాలను శుభ్రంగా ఉంచి పాఠశాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని పాఠశాలలో పనిచేసే స్వచ్ఛ కార్మికులకు తెలియజేయడం జరిగింది. పాఠశాలలో గల ఉపాధ్యాయులు ప్రార్థన సమయానికి హాజరుకావాలని, మరియు ఎఫ్ ఆర్ ఎస్ అటెండెన్స్ 100% ఉండే విధంగా కృషి చేయాలని, అలాగే బేస్ లైన్ టెస్ట్ ఫలితాలను ఆన్లైన్లో ఎప్పటికప్పుడు ఎంటర్ చేయాలని, ఈ నెలాఖరు వరకు సిలబస్ను పూర్తి చేసి ఎఫ్ఏ 1 పరీక్షలు నిర్వహించాలని వాటిని ఆన్లైన్లో నమోదు చేయాలని తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ సెక్రెటరీ, సిఆర్పి నరసింహులు పాల్గొనడం జరిగింది.



## ఘనంగా పంతులు కిషన్ బాబుకు సన్మానం

**కోయిల్ కొండ మేజర్ న్యూస్:** గురు పౌర్ణమి సందర్భంగా మండల కేంద్రమైన కోయిలకొండలో వింజమూరు గ్రామానికి చెందిన పంతులు కిషన్ బాబుకు సూరారం గ్రామస్తులు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూరారం గ్రామ పెద్ద పార్థసారథి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రాచీన కథలతో పంతులు కిషన్ బాబు కళాకారులతో వేశాదరణా వేయించి ఆటపాటలు ఆడించడం జరుగుతుందని తెలియజేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆయన అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూరారం గ్రామస్తులు గౌరీ ,శంకర వీర, రాఘవులు ,మొగులప్ప, బచ్చన్న ,శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా పాలనలో విద్య, వైద్య రంగాలకు తొలి ప్రాధాన్యత

- నేడు నాగర్ కర్నూల్ మెడికల్ కళాశాల ప్రారంభోత్సవం
- ముగ్గురు మంత్రులు రాక : ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి



**నాగర్ కర్నూల్, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని ప్రజా ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు తొలి ప్రాధాన్యతను ఇస్తున్నట్లు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి అన్నారు. గురువారం మధ్యాహ్నం స్థానిక మెడికల్ కళాశాలను ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి సందర్శించిన అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్య, వైద్యం కోసమే ప్రజలు ఎక్కువగా ఖర్చు చేస్తున్నారని, చాలామంది ఇందుకోసం అప్పులు చేస్తున్నారనే విషయాన్ని గుర్తించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ప్రభుత్వపరంగా వైద్యం, విద్యను అందించి పేద ప్రజలపై ఆర్థిక భారం పడకుండా ఉండాలనే ఉద్దేశంతో ఈ రంగాలకు అధిక ప్రాధాన్యతను ఇస్తున్నట్లు తెలిపారు. నాగర్ కర్నూల్ లో నిర్మించిన మెడికల్ కళాశాల భవన సముదాయమును శుక్రవారం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, ఉమ్మడి పాలమూరు జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దామోదర్ రాజనర్సింహతో పాటు రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి తోపాటు జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొంటారని ఆయన తెలిపారు. ప్రస్తుతం మెడికల్ కళాశాలకు అనుబంధంగా ఉన్న జిల్లా ఆసుపత్రిని 530 పడకల ఆసుపత్రిగా స్థాయిని పెంచి 230 కోట్లతో మెడికల్ కళాశాల ప్రాంగణంలోనే నూతనంగా ఆధునిక సౌకర్యాలతో నిర్మించనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ ఆసుపత్రి భవన నిర్మాణం పనులకు మంత్రి శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఉన్న జిల్లా ఆసుపత్రిని మాతా శిశు సంరక్షణ కేంద్రంగా మార్చనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమాదేవి మాట్లాడుతూ మెడికల్ కళాశాలలో ఆచార్యులు, సహాచార్యుల పోస్టులను ఇంకా భర్తీ చేయాల్సి ఉందని వైద్య కళాశాలలో రాబోయే కాలంలో కల్పించాల్సిన సౌకర్యాలపై ఒక నివేదికను మంత్రికి ఇవ్వనున్నట్లు వెల్లడించారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ కౌన్సిలర్లు నిజాముద్దీన్, జక్క రాజ్ కుమార్ రెడ్డి, సునేంద్ర, మాజీ ఎంపీపీ పర్వతాలు, కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ నాయకులు కృష్ణారెడ్డి, బాదం నరేందర్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ సాధారణ ఆస్పత్రి మెడికల్ సూపర్డెంట్ గా విధులలో చేరిన డాక్టర్ టి. ఉషారాణి



**నాగర్ కర్నూల్ రూరల్ మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ ఆస్పత్రి మెడికల్ సూపర్డెంట్ గా ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం పదోన్నతి కల్పించి ఆసుపత్రులకు మెడికల్ సూపరింటెండెంట్ లుగా ఆదేశాలు జారీ చేశారు.నిలోఫర్ ఆసుపత్రి హైదరాబాద్ నుండి పదోన్నతిపై వచ్చిన చిన్న పిల్లల ప్రత్యేక వైద్యులు ప్రొఫెసర్ డాక్టర్ టి.ఉషారాణి గురువారం నాగర్ కర్నూల్ ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి వైద్య పర్యవేక్షకులుగా విధులలో చేరారు.ప్రొఫెసర్ డాక్టర్ ఆర్.రఘు ఆమెకు ఆహ్వానం పలికారు.ఈ కార్యక్రమంలో రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రవిశంకర్ నాయక్,డాక్టర్ సూర్యనారాయణ, కార్యాలయ అసిస్టెంట్ డైరెక్టర్ (అడ్మిన్) సీ.జే.వసంత్ కుమార్, పరిపాలన అధికారి కే. రామచంద్రయ్య,సాయకులు ఆంజనేయులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల నిర్మూలనకు తోడ్పడాలి

- మత్తు పదార్థాలపై వ్యాసరచన పోటీలో విజేతలకు బహుమతులు ప్రధానం
- మత్తు వ్యతిరేక పోరాటానికి యువతే మార్గదర్శకులు.
- గద్వాల జిల్లా ఎస్పీ.టి.శ్రీనివాసరావు.




**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు తోడ్పడాలని మత్తు వ్యతిరేక పోరాటానికి యువతే మార్గదర్శకులని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు తెలిపారు. గద్వాల పట్టణంలోని మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మొదట మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ...యువత భవిష్యత్ను మత్తు పదార్థాల ముప్పు పడకుండా కాపాడుకోవాలని మీరు నేడు తీసుకునే నిర్ణయం రేపటి సమాజాన్ని నిర్మిస్తుందని, మీరంతా పోలీస్ వ్యవస్థలో భాగస్వాములై మత్తు పదార్థాల నిర్మూలనకు తోడ్పడాలని "ఎస్పీ తెలిపారు. క్రమశిక్షణ గురించి టెండూల్కర్,వినోద్ కంబ్లీ మరియు శుభమన్ గిల్,ప్రీథ్వీ షా ల నిజజీవితం ఉదాహరణ తీస్కొని చక్కటి ప్రసంగం అందించారు. విద్యార్థినిలకు తన తోటి కొత్త ఉమెన్స్ ఆఫీసర్స్ ని చూపించి చదుకుంటే రేపు మీరు ఇలాంటి గొప్ప గొప్ప స్థానాల్లో ఉంటారని చెప్పారు. చదువు, ఆరోగ్యంపై దృష్టిపెట్టాలని, ఎవరి ప్రోత్సాహం వల్లనైనా మత్తు పదార్థాలకు బానిసై బంగారు భవిష్యత్తును కోల్పోవద్దని హెచ్చరించారు. కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులతో మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ప్రమాణం తీస్కొని తమ వాట్సాప్ స్టేటస్ లో పోస్ట్ చేయాలనీ ఎస్పీ చెప్పిన విశేషాలు ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో మహారాణి ఆదిలక్ష్మీ దేవమ్మ డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్ ఖలందర్ పాషా, ప్రియాదర్శి ఉమెన్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మీనాక్షి, సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంత్రుల పర్యటనను విజయవంతం చేయండి.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి నియోజకవర్గంలో నేడు వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపన చేయడానికి విచ్చేస్తున్న రాష్ట్ర మంత్రులు దామోదర రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లు రవి ల పర్యటనను విజయవంతం చేయాలని టిపిసిసి అధికార ప్రతినిధి ఠాకూర్ బాలాజీ సింగ్ పేర్కొన్నారు. గురువారం కల్వకుర్తి పట్టణంలోని డబల్ బెడ్ రూమ్ వద్ద ఏర్పాటుచేసిన సభ ఏర్పాట్లు ను స్థానిక నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు, ఈ సందర్భంగా బాలాజీ సింగ్ మాట్లాడుతూ నియోజవర్గంలోని నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బాలాజీ సింగ్ పిలుపునిచ్చారు. అదేవిధంగా జిల్లా అదనపు కలెక్టర్ అమరేందర్, ఆర్డీవో శ్రీను, తహసిల్దార్ ఇబ్రహీం, డాక్టర్ శివరాం లతో కలిసి సభ స్థలిని పరిశీలించారు. కార్యక్రమంలో నాయకులు అశోక్ రెడ్డి, గోపాల్, శేఖర్, సైదులు యాదవ్ తదితరులు ఉన్నారు.

## నానో యూరియా, డీఏపీ లతో అధిక దిగుబడులు

- పర్యావరణానికి మేలు, - రైతులకు లాభదాయకం - మండల వ్యవసాయ అధికారి సుదర్శన్ గౌడ్



**కృష్ణ మేజర్ న్యూస్ :** ప్రతి సంవత్సరం యూరియా కొరతతో రైతులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఈ తరుణంలో వారికి ఉపశమనం పొందడానికి నానో టెక్నాలజీ ఆధారిత యూరియా, డీఏపీ లు ఎంతగానో దోహదపడుతుంది. రైతులు నానో యూరియా, డీఏపీలు వాడి పంటలో అధిక దిగుబడులు సాధించాలని మండల వ్యవసాయ అధికారి సుదర్శన్ గౌడ్ గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నానో యూరియా, డీఏపీ లు పంటలకు పోషకాలను సమర్థవంతంగా అందించే నానో టెక్నాలజీ ఆధారిత ఎరువులని, ఇవి సాంప్రదాయ యూరియా మరియు డిఏపీలతో పోలిస్తే తక్కువ మోతాదులో ఉపయోగించి పంట అధిక దిగుబడితో రైతుకు లాభదాయకమన్నారు. ముఖ్యంగా ఈ నానో ఎరువులు పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించడానికి సహాయపడుతాయన్నారు. నానో యూరియా ద్వారా పంట ఉత్పాదకత 8 శాతం వరకు పెరిగే అవకాశం ఉందని, ప్రధానంగా మొక్కలకు నత్రజని అందిస్తూ మొక్కల పెరుగుదలతో పాటు ఆకుల అభివృద్ధి తోడ్పడుతుందన్నారు. ఈ నానో యూరియా సాంప్రదాయ యూరియా లాగా కాకుండా నేల ఆరోగ్యాన్ని , నేల యొక్క పిహెచ్ ని ప్రభావితం చేయకుండా నేలలో ఉండే సూక్ష్మజీవులు పెరుగుదలకు సహాయపడుతుందన్ని ఏఓ తెలిపారు. ఎకరా విస్తీర్ణానికి 500 ఎంఎల్ నానో యూరియా, లీటర్ నీటికి 2-4 ఎంఎల్ కలిపి పంట పెరుగుదల సమయంలో నాప్సాక్ స్ప్రేయర్, బూమ్ స్ప్రేయర్, పవర్ స్ప్రేయర్ లేదా డ్రోన్ ద్వారా పిచికారి చేయాలన్నారు. అంతేకాకుండా ముఖ్యంగా తృణధాన్యాలు, పప్పులు, పండ్లు మరియు కూరగాయలు వంటి వివిధ పంటలకు నానో యూరియాను ఉపయోగించవచ్చున్నారు. నానో డీఏపీ భాస్వరం, నత్రజని రెండింటిని అందించడం ద్వారా పంటలకు సమతుల్య పోషకాహారం లభించేలా చేస్తుందని తెలిపారు. ముఖ్యంగా వివిధ రకాల పంట పొలాలకు నానో యూరియా, డీఏపీ లను ఉపయోగించే ముందు వ్యవసాయ అధికారులను సంప్రదించి వారి సలహాలు సూచనలతో తగిన మోతాదులో పిచికారి చేసి అధిక దిగుబడులు సాధించాలని మండల వ్యవసాయ అధికారి సుదర్శన్ గౌడ్ కోరారు.

## ఈనెల 13న జాతీయ స్థాయి సైక్లింగ్ పోటీలకు ఎంపికలు

**మక్తల్ మేజర్ న్యూస్ :** సైక్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ,తెలంగాణ సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పి. మల్లారెడ్డి, బి.విజయ కాంతారావు ఆదేశాల మేరకు, జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గోపాలం ఆధ్వర్యంలో,ఈనెల 13న ఆదివారం ఉదయము 9 గంటలకు మక్తల్ మినీ స్టేడియం గ్రౌండ్ లో " కే లో ఇండియా" సీనియర్ మహిళలు 2006 కంటే ముందు జన్మించిన వారికి 20 కిలోమీటర్లు రోడ్డు స్పీడ్ సైకిల్ పోటీలు, జూనియర్ బాలికలు 2007 తర్వాత జన్మించిన వారికి 10 కిలోమీటర్ల రోడ్డు స్పీడ్ సైకిల్ పోటీలు నిర్వహించి గెలుపొందిన వారిని, పాల్గొన్న వారందరిని ఈనెల 20న ఆదివారం హైదరాబాదులో జరుగు" కే లో ఇండియా" మహిళల , బాలికల సౌత్ జోన్ జాతీయస్థాయి సైకిలింగ్ పోటీలకు పంపుతామని జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గోపాలం విలేకరుల సమావేశంలో తెలిపారు. సొంత సైకిల్ తో, బోనఫైడ్ ,క్రీడా దుస్తులు, హెల్మెట్ ,షూస్ ధరించి పాల్గొనాలని , జాతీయస్థాయి సైకిల్ పోటీలలో పాల్గొని పొందిన ప్రశంసా పత్రాలు చాలా విలువైనవని ఆయన తెలిపారు.ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని సైకిలింగ్ క్రీడల్లో ఆసక్తిగల మహిళలు ,బాలికలు తమ పేర్లను ఈనెల 12 సాయంత్రం 5 గంటల లోపు నమోదు చేసుకోవాలని జిల్లా కార్యదర్శి బి .గోపాలం తెలిపారు. మిగతా వివరాలకు 77 02 71 31 39 ను సంప్రదించగలరు అని గోపాలం అన్నారు.

## మానవుని మనుగడకు మొక్కలు జీవన ఆధారం



**మక్తల్ మేజర్ న్యూస్ :** మానవుని మనుగడకు మొక్కలు జీవన ఆధారమని శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపల్ రామకృష్ణ అన్నారు.పట్టణ కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాలలో ప్రతినెల నిర్వహించే స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాంలో భాగంగా బుధవారం జరిగిన గ్రీన్ ఇండియా మిషన్ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులచే మొక్కలను నాటించి మొక్కల యొక్క ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ రామకృష్ణ మాట్లాడుతూ... మొక్కలు పర్యావరణానికి ప్రాణ రక్షకాలని మానవుని మనుగడకు అవి జీవన ఆధారాలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ జి ఎం భాస్కర్ రెడ్డి పాల్గొని ప్రతి ఒక్కరు మొక్కలను సంరక్షించాలని, అలాగే ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రామకృష్ణ, అకాడమిక్ డీన్ రఘు, ప్రైమరీ ఇంచార్జ్ జ్యోతి, ఏజీఎం భాస్కర్ రెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్ రఘుబాబు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫింగర్ ప్రింట్ డివైస్ తో ఆకస్మిక తనిఖీలుఎస్సై వెంకటేశ్వర్లు



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా కేంద్రంలో దొంగతనాల నివారణకు జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలో ఎక్లాస్పూర్ ప్రధాన రహదారిపై ఫింగర్ ప్రింట్ డివైస్ తో పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగిందని ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు కర్ణాటక నుంచి వచ్చే పోయే వాహనాలను, అపరిచిత వ్యక్తులను ఫింగర్ ప్రింట్స్ డివైస్ తో తనిఖీలు నిర్వహించడం జరిగింది అని తెలిపారు. జిల్లా కేంద్రంలో ఎవరైనా అనుమానాస్పదంగా తిరిగిన, కనిపించిన వెంటనే ప్రజలు లోకల్ పోలీసులకు లేదా డయల్ 100 కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటించి సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని ఎస్సై తెలిపారు.

## బాధితునికి ఐదు లక్షల ఎల్ఓసి అందజేత



**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండల పరిధిలోని లంకాల గ్రామానికి చెందిన దూల అరుణ్ కుమార్, తండ్రి దూల వెంకటన్న కుమారుడు కొద్దిరోజుల క్రితం హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్ లో అనారోగ్యంతో బాధా పడుతునా ఇట్టి విషయం తెలుసుకున్న నర్వ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్ మంత్రి డా"వాకిటి శ్రీహరి దృష్టికి తీసుకెళ్లి, ఈ విషయం చెప్పడం తో దూల అరుణ్ కు 5 లక్షల ఎల్ఓసి.నీ మంత్రి డా"శ్రీ వాకిటి శ్రీహరి శాంక్షన్ చేయడం జరిగింది. మంత్రి శ్రీహరి ఆదేశాల మేరకు,బీసం చెన్నయ్య సాగర్ చేతుల మీదగా వారికి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్వ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు లంకాల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## టెస్గా మహబూబ్ నగర్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** తెలంగాణ ఎకనామిక్, స్టాటిస్టికల్ సబార్డినేట్ అసోసియేషన్ , మహబూబ్ నగర్ జిల్లా కు సంబందించిన ఎన్నికలకు డా పి . కృష్ణ మోహన్ , ట్రెజరర్ టి.ఎన్.జీ.ఒ, మహబూబ్ నగర్ జిల్లా ఎన్నికల అధికారిగా వ్యవహరించారు . ఇట్టి ఎన్నికలలో బందిగి నర్సిములు,ఉప గణాంక అధికారి, జిల్లా అధ్యక్షునిగా , జె.శ్రీకాంత్ మండల ప్రణాళిక గణాంక అధికారి కార్యదర్శిగా, అబ్దుల్ ముజఫర్, మండల ప్రణాళిక గణాంక అధికారి ఉపాధ్యక్షునిగా,విజయ లక్ష్మీ సీనియర్ అసిస్టెంట్ మహిళా జాయింట్ కార్యదర్శిగా , జ్యోతి,మండల ప్రణాళిక గణాంక అధికారి, ట్రెజరర్ గా, ఖాజాపాషా,మండల ప్రణాళిక గణాంక అధికారి ఆర్గనైజింగ్ కార్యదర్శిగా, బి.శ్రీకాంత్,మండల ప్రణాళిక గణాంక అధికారి, పబ్లిక్ కార్యదర్శిగా, ఎ జె సంతోష్ , ఫౌజియా బేగం లు మండల ప్రణాళిక గణాంక అధికారి, ఇ . సి మెంబర్లుగా 2025-28 సంవత్సరాల పదవీ కాలానికి గాను ఎన్నికయ్యారు. ఆదేవిధముగా బి.రాజేష్ కుమార్ జీ ఉప గణాంక అధికారి టి.ఎన్.జీ.ఒ కేంద్ర కార్య వర్గములో ఇ . సి మెంబరుగా స్థానం కల్పించినందుకు టి.ఎన్.జీ.ఒ, మహబూబ్ నగర్ జిల్లా కార్యవర్గానికి నూతనముగా ఎన్నికైన కార్యవర్గము కృతజ్ఞతలు తెలిపారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి

### - ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా కమిటీ నాయకురాలు లక్ష్మి ,మంజుల



నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ : వర్షాకాలం మొదలవుతున్న సందర్భంగా జిల్లా వ్యాప్తంగా గ్రామాల్లో మండల కేంద్రాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని గ్రామాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పూర్తిస్థాయిలో మందులు నిలువ ఉంచాలని డిమాండ్ చేస్తూ ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా జిల్లా వైద్యాధి కార్యాలయంలో వైద్యాధికారులకు వినతి పత్రాన్ని ఇచ్చారు అనంతరం జిల్లా అధ్యక్షురాలు శారద ఉపాధ్యక్షురాలు లక్ష్మీ మంజుల మాట్లాడుతూ వర్షాకాలం మొదలవుతున్న కారణంగా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పూర్తిస్థాయిలో మందులు అందుబాటులో ఉంచాను. అలాగే ప్రైవేట్ ఆస్పత్రుల జిల్లా దగ్గర దోపిడీని అరికట్టి వాటిపై పూర్తి నిగావంచాలని ప్రగతిశీల మహిళా సంఘం గా డిమాండ్ చేస్తున్నామని అన్నారు. అవసరమైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మహిళలకు అంబులెన్స్ సౌకర్యం కల్పించాలని అన్నారు. చాలా చోట్ల పూర్తిస్థాయిలో వైద్యసిబందీ లేక ప్రైవేట్ ఆస్పత్రులకు ప్రజలు వైద్యం కోసం ప్రవేట్ ఆసుపత్రులకు వెళ్లాల్సిన పరిస్థితి ఉందని అలాంటి వాటిపై పూర్తిగా జిల్లా వైద్యాధికారులు దృష్టి సారించాలని అన్నారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని .మెడికల్ ప్రోగ్రాం ఆఫీసర్ కి వినతి పత్రాన్ని అందజేశారు కార్యక్రమంలో సావిత్రమ్మ మంజుల నరసమ్మ పద్మమ్మ టి యు సి ఐ జిల్లా ఉపాధ్యక్షులు నరసింహ లు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో అభ్యాసన సామర్థ్యాలను పెంపొందించాలి



**కృష్ణ మేజర్ న్యూస్ :** విద్యార్థుల్లో కనీస అభ్యసన సామర్థ్యాలను పెంపొందించాలని మండల విద్యాశాఖాధికారి నిజాముద్దీన్ అన్నారు. గురువారం మండలంలోని మురహరి దొడ్డి లో ప్రాథమిక పాఠశాలను ఎంఈఓ ఆకస్మికంగా తనిఖీ చేశారు. 5 వ తరగతి గదిలో బోధన తీరును పరిశీలించి విద్యార్థులతో తెలుగు పదాలు బోర్డుపై రాయించి చదివించారు. ఆనంతరం గణితంలో విద్యార్థుల నుంచి ఎక్కాలు అడిగి, పలు ప్రశ్నలకు సమాధానాలను రాబట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో భాషా పఠన సామర్థ్యాలను పరిశీలించి ఎఫ్ఎల్ఎన్ అమలులో విద్యార్థులకు నైపుణ్యాలు ,సామర్థ్యాలు మెరుగుపరిచేలా నూతన విద్యా ప్రమాణాలతో బోధన అందించాలన్ని ఉపాధ్యాయులకు పలు సూచనలు సలహాలు సూచించారు. మధ్యాహ్న భోజనం అమలు తీరును పరిశీలించి మెనూ ప్రకారం ప్రతిరోజు మధ్యాహ్న భోజనాన్ని రుచిగా అందించాలని తెలిపారు. ఆనంతరం విద్యార్థులతో కలిసి ఎంఈఓ , పాఠశాల బృందం మధ్యాహ్న భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. పలు రికార్డు రిజిస్టర్ లను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈరన్న, ఉపాధ్యాయులు యం.ఆర్ అజయ్ పాల్గొన్నారు.

## పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన యంఈఓ అనిల్ గౌడ్



**మక్తల్ మేజర్ న్యూస్ :** పట్టణ కేంద్రంలోని ఎంపీపీఎస్ ఎస్సీ పాఠశాలను గురువారం యంఈఓ అనిల్ గౌడ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయుల బోధనను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. బహుళ తరగతి బోధన జరుగుతున్నప్పుడు ఇతర తరగతుల విద్యార్థులు పాఠ్యపుస్తకాలు, కథల పుస్తకాలు చదవడంలో నిమగ్నమై ఉండాలని సూచించారు.పాఠ్య ప్రణాళికను పటిష్టంగా అమలు చేయాలని, టీఎల్ఎం టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ను తప్పనిసరిగా ఉపయోగించాలని అనిల్ గౌడ్ ఆదేశించారు. విద్యార్థుల సందేహాలను నివృత్తి చేయాలని, అలాగే ఎఫ్ఎల్ఎన్ ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ లో భాగంగా ఐదు రోజులు పాఠాలు బోధిస్తూ, ఆరవ రోజు అసెస్మెంట్ నిర్వహించాలని స్పష్టం చేశారు. ప్రతి నెలా మూడవ శనివారం జరిగే పీటీఎం పేరెంట్ టీచర్ మీటింగ్ లో ఎఫ్ఎల్ఎన్ గురించి చర్చించాలని సూచించారు.గ్రంథాలయ పుస్తకాలను విద్యార్థులచే చదివించడంపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.అంతేకాకుండా మధ్యాహ్న భోజనం మెనూను కచ్చితంగా పాటించాలని యంఈఓ అనిల్ గౌడ్ సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కన్యాకుమారి, ఉపాధ్యాయులు పి. బాలరాజు, వివేకానంద పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ పార్టీనీ విమర్శించడం సరికాదు

### - చేతనైతే 6 గ్యారంటీలు అమలు చేయండి



**ఉట్కూర్ మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు 100 రోజుల్లో 6 గ్యారెంటీలు 420 హామీలు అమలు చేస్తాం అని చెప్పి ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రజలకు 6 గ్యారెంటిలా అమలు దేవుడేరుగు ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపిస్తున్నారనీ బిఆర్ ఎస్ నాయకులు కోరం శివారెడ్డి వడ్ల మొనప్ప ఒకే ప్రకటనలో పేర్కొన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులతోపాటు ఇస్తానన్న తులం బంగారం ఇప్పటివరకు ఇవ్వలేదనీ రెండు సార్లు ఎగ్గొట్టిన రైతుబంధు డబ్బులు రైతులకు ఇవ్వలేదన్నారు. రైతు భరోసా ఎన్నికల ముందు 15000 అని చెప్పి ఎలక్షన్ తర్వాత 12,000 వేసి చేతులు ఎత్తేశారన్నారు ఇప్పటికే రైతులకు రెండు సార్లు రైతు భరోసా ఇవ్వలేదన్నారు వ్యవసాయ కూలీలకు 12000 వెయిలు ఇస్తం అని ఇప్పటి వరకు ఇవ్వలేదన్నారు యాసంగి లో వడ్లకు బోనస్ వేయలేని చేతగాని ప్రభుత్వమన్నారు ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో హామీలను తుంగలో తొక్కారని వారి మండి పడ్డారు. కార్యక్రమంలో యువ నాయకులు కోరం శివరెడ్డి సీనియర్ నాయకులు వడ్లమొనప్ప మరియు వడ్ల గంగాధర్ మైనార్టీ సీనియర్ నాయకులు కాలిక్ హోటల్ అసిఫ్ జమాల్ ఖాన్ కుమ్మరి శ్రీకాంత్ ప్రశాంత్ కుమార్, వడ్డే పెద్ద హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**మహబూబ్ నగర్ ,మేజర్ న్యూస్:** గత పది రోజుల నుండి గుర్రంగట్టు ప్రాంతం వద్ద చిరుతపులి సంచరిస్తూ ప్రజలను భయభ్రాంతులను కలిగిస్తున్నది. విషయం తెలుసుకున్న అటవీశాఖ అధికారులు వెంటనే స్పందించి పులి తిరిగే ప్రదేశంలో బోను అమర్చినారు. ప్రజలను అవగాహన కల్పించి అప్రమత్తులను చేసినారు. చిరుతను , ప్రజల సంరక్షణ కొరకు పోలీసుల సహకారం కూడా తోడుగా తీసుకోవడం జరిగింది. ఇట్టి విషయమై జిల్లా అటవీశాఖ అధికారి, సత్యనారాయణ , అటవీ క్షేత్రాధికారి, కమాలుద్దిన్ , లక్ష్మీ కాంత్ రావు, నాగజ్యోతి, డి ఆర్ ఓ లు మరియు బీట్ అధికారులు సంఘటన స్థలాన్ని పర్యవేక్షించారు. జిల్లా కలెక్టర్ అధికారులతో సమావేశమై రక్షణ చర్యలు చేపట్టాలని, ప్రజలను భయాందోళనకు గురి కాకుండా అవగాహన కల్పించాలని, గుట్ట చుట్టూ రక్షణ వలయం ఏర్పాటు చేసి, అటవీ సిబ్బందిని విడతల వారిగా 24 గంటలు బందోబస్తు విధించి, డ్రోన్ కెమెరా తో పరిశీలించి పులిని పట్టుకుని అడవిలో వదలుటకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అటవీ శాఖ అధికారికి సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ , జిల్లా ఎస్పీ జానకి , సీఐ అప్పయ్య పాల్గొన్నారు.

## ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు



**ఉప్పునుంతల మేజర్ న్యూస్ :**బాలుర ప్రాథమిక పాఠశాల ఉప్పునుంతలలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు గారి అధ్యక్షతన గురుపౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు గాజుల వెంకటేష్, చందన, సంగీత లు మాట్లాడుతూ గురుపౌర్ణమి ప్రత్యేకతను విద్యార్థులకు వివరించారు. భారతీయ సంస్కృతిలో ప్రతి పౌర్ణమి కి ప్రత్యేకత ఉందని, అజ్ఞానం అనే అంధకారాన్ని, చీకటిని పారద్రోలే పౌర్ణమి రోజు ఉండే నిండు వెన్నెల వెలుతురు జ్ఞానానికి చిహ్నంగా భావిస్తారని తెలియజేశారు. ఈ ఆషాఢ శుద్ధ పౌర్ణమి రోజు తదాగత బుద్ధుడు జ్ఞానోదయం పొంది దుఃఖం నివారణ మార్గాన్ని తన ఐదుగురు శిష్యులకు బోధించాడని, దీన్నే ధర్మ చక్ర ప్రవర్తన అంటారని తెలియజేశారు. ఇదే రోజు వేద జ్ఞానాన్ని అందించిన వ్యాసమహర్షి జన్మించారని తెలియజేశారు. ఉపాధ్యాయుల ద్వారా, తల్లిదండ్రుల ద్వారా, పెద్దల ద్వారా జ్ఞానాన్ని పొంది, నైతిక విలువలను తెలుసుకొని, సత్ప్రవర్తనతో మెలిగి సత్కార్యాలు చేసి తాము ఎదుగుతూ, సమాజాభివృద్ధికి కృషి చేయాలన్నారు. జ్ఞానాన్ని అందించిన వారికి ఎల్లప్పుడూ వినమ్రంగా ఉంటూ వారిని గౌరవించాలన్నారు.

## భక్తి శ్రద్ధలతో గురు పౌర్ణమి వేడుకలు



**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మండల కేంద్రంలోని శ్రీ శిరిడి సాయి దేవాలయంలో గురువారం గురు (వ్యాస) పూర్ణిమ మహోత్సవ వేడుకలను భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలను నిర్వహించారు. శ్రీ షిరిడి సాయి ట్రస్ట్ (సేవా సమితి, శ్రీ షిరిడి సాయి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గురుపూర్ణిమ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఆరోజు ఉదయం గణపతి పూజ, సాయినాథునికి అభిషేకం, గోపూజ, గణపతి హోమం, వ్యాస మహర్షి పూజ, శ్రీ షిరిడి సాయి సత్య వ్రతం పూజలను నిర్వహించారు. గురుపౌర్ణిమ మహోత్సవ పూజలలో తిరుమల శివ దంపతులు, తాటికొండ పద్మయ్య దంపతులు, రాజేష్ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలను చేశారు. అనంతరం భక్తులకు అన్నదాన ప్రసాదం కావించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు వగ్గు వెంకటేష్, వెంకట్ రెడ్డి, మే ర్వరాజు, బావుండ్ల గోపి, తిరుమల సురేష్, పారుపల్లి శ్రీనివాసులు, బండారి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సైనిక స్కూల్ కు ఎంపికైన విద్యార్థి అరుణ్ కుమార్ విద్యార్థిని అభినందించిన చైర్మన్ కె. రామచందర్.



**కోయిల్ కొండా మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో ఉన్న న్యూ బ్రిలియంట్ గ్రామర్ హై స్కూల్లో పదవ తరగతి చదివిన ఎం. అరుణ్ కుమార్ సైనిక జూనియర్ కళాశాలకు ఎంపిక కావడం జరిగిందని న్యూ బ్రిలియంట్ గ్రామర్ హై స్కూల్ చైర్మన్ కే రామచందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇటీవల రాష్ట్రంలో ఉన్న కరీంనగర్ జిల్లా సైనిక స్కూల్లో ఇంటర్ ప్రవేశాల కోసం ఎంపిక ప్రక్రియలో భాగంగా మండల స్థాయి జిల్లా స్థాయిలో ఎంపిక పోటీలో ఓపెన్ కేటగిరీలో ప్రతిభ విద్యార్థి కనబరిచినందుకు సీటు రావడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా ఎంపికైన విద్యార్థి అరుణ్ కుమార్ కు ఉపాధ్యాయులు శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో, ప్రిన్సిపాల్ కే సునీత ఉపాధ్యాయులు కాజా మైనుద్దీన్, సందీప్, సూరజ్ ,కాంత్ ,సుగుణ ,గౌస్ ,రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్లు పంపిణీ చేసిన జెకె ట్రస్ట్



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల కేంద్రానికి చెందిన జెకె ట్రస్ట్ చైర్మన్,మాజీ ఏఎంసీ చైర్మన్,మాజీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నరసింహ చారి ఆధ్వర్యంలో మండల కేంద్రానికి చెందిన 197మంది దివ్యాంగులు,వయోవృద్ధులకు గురువారం10వ,నెల పింఛన్ రూ.100పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సుధాకర్ చారి,పుట్టి అంజయ్య,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయాన్ని పాటిస్తూ పదవుల నియామకం-
## - 15 లోపు జిల్లా కాంగ్రెస్ కమిటీల కూర్పు
## - ఉమ్మడి జిల్లా ఇన్ చార్జీ జె.కుసుమ కుమార్



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీలో సామాజిక న్యాయాన్ని పాటిస్తూ పదవుల నియామకం చేపడుతామని ఉమ్మడి జిల్లా ఇన్ చార్జీ ,పీ ఎ సి సభ్యుడు జె.కుసుమ కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యేలు, ఇతర నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు .ఈనెల 15 లోపు జిల్లా కాంగ్రెస్ కమిటీల కూర్పు చేస్తామని అన్నారు. ఒక్కో అసెంబ్లీ నుంచి ఒక ఉపాధ్యక్ష, రెండు ప్రధాన కార్యదర్శులు, మండలం నుంచి ఒక కార్యదర్శిని జిల్లా వ్యాప్తంగా అందరి అభిప్రాయంతో నియామకం చేస్తామని అన్నారు. సీనియారిటి బట్టీ, స్థానిక ఎమ్మెల్యేలు, నాయకుల ఏకాభిప్రాయంతో పదవులను నియామకం చేస్తామని వెల్లడించారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం, ఇందిరమ్మ పాలన నడుస్తున్నదని అన్నారు. పాలమూరు బిడ్డ సీఎం రేవంత్ రెడ్డి సమర్థవంతమైన పాలన చేస్తున్నారని కొనియాడారు. 50 శాతానికి తగ్గకుండా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు ఎక్కువ ప్రాధాన్యత ఉండేలా ఈ కూర్పు ఉండాలని నిర్ణయించడం జరిగిందన్నారు. జిల్లా అధ్యక్షుడి ఎంపిక కోసం ఏఐసీసీ నుంచి పరిశీలకులు వస్తారని అన్నారు. ఏ ఎన్నికలు జరిగినా కాంగ్రెస్ పార్టీ గెలుపు అనేది నల్లేరు నడక అని అన్నారు. డీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ పదవులు, ప్రభుత్వ పదవుల్లో అన్ని వర్గాలకు అవకాశాలు కల్పించేలా సమావేశాలు నిర్వహించి అందరి అభిప్రాయాలు తీసుకొని నియామకాలు చేపడుతామని అన్నారు.. సమావేశంలో నారాయణపేట ఎమ్మెల్యే పర్ణికారెడ్డి, టీజీఎంఎఫ్సీ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత, మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంద్ గౌడ్, టీపీసీసీ ఉపాధ్యక్షులు వేణుగౌడ్, ప్రధాన కార్యదర్శులు సంజీవ్ మదిరాజ్, మిథున్ రెడ్డి, నాయకులు వినోద్ కుమార్, ఎన్ పి వెంకటేశ్, ప్రశాంత్ రెడ్డి, సిరాజ్ ఖాద్రీ, సీజే బెనహర్, జహీర్ అఖ్తర్, వసంత, అజ్మత్అలీ తదితరులు పాల్గొన్నారు.. అంతకుముందు కుసుమకుమార్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా పనిచేయాలని కోరారు.

## జాబ్ మేళను సద్వినియోగం చేసుకోండి.

**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** జాబ్ మేళను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని వై ఆర్ ఎం కళాశాల కరస్పాండెంట్ మేకల రాజేందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. హెచ్ సి ఎల్ టెక్నాలజీస్ మరియు తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డ్ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా లోని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలో 75 శాతం మార్కులతో 2024-25 బ్యాచ్ ఇంటర్మీడియట్, మరియు ఒకేషనల్ ఇంటర్ పాసైన విద్యార్థులకు ప్రసిద్ధ సాఫ్ట్ వేర్ కంపెనీ అయిన హెచ్ సి ఎల్ టెక్నాలజీస్ వారు ఉద్యోగ అవకాశం తో బాటు డిగ్రీ కూడా చదివించే మంచి అవకాశం కల్పిస్తున్నారన్నారు. ఇంటర్వ్యూ లు కల్వకుర్తి పట్టణంలోని వై ఆర్ ఎం జూనియర్ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో నేడు ఉదయం 10 గంటల నుండి 2 గంటలకు వరకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాజేందర్ కోరారు.

## సమాజానికి మార్గదర్శకులు గురువులు



**లింగాల మేజర్ న్యూస్:** తన బోధనల జ్ఞానంతో నిరంతరం ప్రపంచాన్ని ప్రకాశవంతం చేస్తూన్న గురువులు సమాజానికి మార్గదర్శకులని, వారి స్ఫూర్తితో నడుచుకోవడం వల్లనే ప్రతిఒక్కరూ వివిధ రంగాలలో స్థిరపడి సమాజంలో గుర్తింపు పొందుతున్నారని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు గువ్వని నవీన్ అన్నారు. గురువారం గురుపౌర్ణమి సందర్భంగా లింగాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల అవుసలికుంట ప్రాథమిక పాఠశాలలో వేద వ్యాసుడు చిత్రపటానికి పూలమాలలు వేసి పూజించి వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు గువ్వని నవీన్, మహేష్, కిషోర్, శంకర్, శ్రీకాంత్, ఇల్లెందుల శ్రీనివాసులు, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## రమేష్ బాబు ని అభినందించిన జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** జిల్లాకు ఉత్తమ సేవలందించిన అధికారి రమేష్ బాబు ని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అభినందించారు. ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా బీసీ,ఎస్సీ,మైనారిటీ సంక్షేమ అధికారి మరియు ఎన్నికల స్వీప్ నోడల్ అధికారిగా విశేష సేవలందించిన ఈ.డి. ఎస్సీ రమేష్ బాబు హైదరాబాద్‌కు బదిలీ అయిన నేపథ్యంలో, ఘనంగా వీడ్కోలు సన్మానం నిర్వహించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు,డీపీఓ నాగేంద్రం, ఎస్సీ సంక్షేమ అధికారి నిశిత, ఎల్.డి.యం శ్రీనివాస రావు,పశు సంవర్ధక శాఖ అధికారి వెంకటేశ్వర్లు,ఎస్సీ,ఎస్టీ,బీసీ వార్డెన్స్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గురుపౌర్ణమి సందర్భంగా ముత్తు గురుస్వామికి పాదపూజ చేసిన బిఆర్ఎస్ నాయకులు: వాకిటి శ్రీధర్, నందిమల్ల అశోక్



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** గురుపౌర్ణమి సందర్భంగా బి.ఆర్.ఎస్ నాయకులు ముత్తుకృష్ణ గురుస్వామి కి బి.ఆర్.ఎస్ నాయకులు పాదపూజ చేసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ మాట్లాడుతూ సమాజములో తల్లిదండ్రుల తర్వాత పూజింపబడువారు గురువులని మన సంస్కృతి, సాంప్రదాయాలను, సమాజసేవ వంటి అంశాలకు మార్గదర్శులుగా గురుస్థానం ఉంటుందని అభివర్ణించారు. ముత్తుకృష్ణ గురుస్వామి అనేక సంత్సరాలుగా హైందవ సంస్కృతి శిష్యులకు బోధిస్తూ సమాజ పరివర్తనకు తోడ్పడ్డారని కొనియాడారు. ఈ కార్యక్రమములోజిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్,మాజీ కౌన్సిలర్స్ కాగితాల.లక్ష్మీనారాయణ,ఉంగ్లం. తిరుమల్,ప్రకాష్ తదితరులు ఉన్నారు.

## భగీరథుడికి ప్రత్యేక పూజలు చేసిన సగర బంధువులు.



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** గురువారం రోజు గురుపౌర్ణమి సందర్భంగా మర్రి కుంటలోని భగీరథుడికి పూజలు చేసిన సగర బంధువులు.లక్ష్య నిర్దేశంతో చేసే ఏ ప్రయత్నంలో నైనా విజయాన్ని సాధించవచ్చని సగర సంఘం వనపర్తి జిల్లా మాజీ అధ్యక్షుడు తిరుపతయ్య సాగర్ అన్నారు. గురు పౌర్ణమి సందర్భంగా వనపర్తి లోని మర్రికుంట వద్ద గల భగీరథుడికి సగర బంధువులతో కలిసి పూజలు నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ సంకల్పం తపన ఉంటే అసాధ్యాన్ని సుసాధ్యం చేయొచ్చని భగీరథుడు నిరూపించారని అన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రాయుడు, స్వామి,నాగేంద్రం, చిలుక బాలస్వామి, నాగులు, పల్లె సత్యనారాయణ, నాగరాజు ,మురళి సాగర్, చీర్ల శ్రీనివాసులు,రాంబాబు, సుధాకర్, ఆంజనేయులు, దేవేందర్, మహేష్, కిరణ్ కుమార్,యాదగిరి, రామకృష్ణ, శివకుమార్,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకోటిలింగేశ్వర దత్త దేవస్థానంలో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు...
## శ్రీ అనఘా దేవి సమేత శ్రీ దత్తాత్రేయ స్వామికి పంచామృత అభిషేకం ప్రత్యేక పూజలు...



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కొత్తకోట మండలం కానాయపల్లి స్టేజి దగ్గర గల సుప్రసిద్ధమైన శైవక్షేత్రం శ్రీకోటిలింగేశ్వర దత్తదేవస్థానములో ఈరోజు గురుపౌర్ణమి సందర్భంగా దేవస్థానములో గల శ్రీఅనఘాదేవి సమేత శ్రీదత్తత్రేయ స్వామివారికి ప్రత్యేక పూజలు పంచామృతాలతో మరియు భస్మ గంధ కుంకుమ జలాలతో అభిషేకం వైభవంగా జరిగింది. అనంతరం ధూపదీప నైవేద్యాలతో మహామంగళహారతి సమర్పించడం జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో దేవాలయానికి చేరుకొని భక్తిశ్రద్ధలతో గురుదత్తాత్రేయస్వామి అభిషేకంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. భక్తులకు ఆలయకమిటీ అన్నదానం చేశారు.

## నేడు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం



**కోడేరు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నాగులపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ పిట్టల రాముడు ఇంటిదగ్గర శుక్రవారం ఉదయం 10 గంటలకు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఉంటుందని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సూర్య రాజశేఖర్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దూరెడ్డి రఘు వర్ధన్ రెడ్డి హాజరవుతున్నారని ఆయన తెలిపారు. కాబట్టి మండలంలోని బిఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, సింగిల్విండో డైరెక్టర్లు, ఆయా గ్రామాల గ్రామ అధ్యక్షులు, యూత్ అధ్యక్షులు, ముఖ్య కార్యకర్తలు అందరూ సకాలంలో రావాలని ఆయన కోరారు.

## వెల్టూరు మేకల గొర్రెల సంత బహిరంగ వేలం



**ఉప్పునుంతల మేజర్ న్యూస్ :** ఉప్పునుంతల మండలం వెల్టూర్ గ్రామ పంచాయితీ పరిధిలోని శ్రీశైలం హైదారాబాద్ రహదారి కూడలి సమీపంలో ప్రతి ఆదివారం జరిగే గొర్రెల %డ% మేకల సంత బహిరంగ వేలం పాట ను గురువారం ఉదయం 11:00 గంటలకు గ్రామ పంచాయితీ కార్యాలయంలో కార్యదర్శి ఉమాశంకర్ గారి అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా బహిరంగ వేలం పాటలో నలుగురు వ్యక్తులు పాల్గొన్నారు. గుద్దటి రాజమౌళి, కలకొండ మహేష్ చారి, గున్న హర్షవర్ధన్ రెడ్డి ,గోవింద్ మహేష్ గార్లు పాల్గొనగా ఇందులో బల్మూర్ మండలం గొదల్ గ్రామానికి చెందిన కలకొండ మహేశా చారి 291000 వేలకు దక్కించుకున్నారు. కార్యక్రమంలో ఇట్టి బహిరంగ వేలం పాటకు %ఖుూూ% వెంకట ప్రసాద్ గారు, ఎంపిడిఓ మోహన్ లాల్ వెంకటేష్ మరియు గ్రామస్తులు గుద్దటి బాలరాజు, సైదులు, దేవేందర్, భాస్కర్ రెడ్డి, జంగయ్య, నాగిరెడ్డి, రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ నూతన అధ్యక్షుడు ను కలిసిన తిరుపతి నాయక్



**రేవల్లి మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు బిజెపి పార్టీ రాష్ట్ర నాయకుడు సభావాత్ తిరుపతి నాయక్ గురువారం హైదరాబాద్ బిజెపి పార్టీ కార్యాలయంలో నూతనంగా బిజెపి పార్టీ అధ్యక్షుడు అయిన రామచంద్ర రావు ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువ తో సత్కరించినారు. అనంతరం అయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రము లో అధికారం లోకి వచ్చే విధంగా బిజెపి పార్టీ బలోపితం కోసం పాటుపడాలి, అలాగే కార్యకర్తలను కంటికి రెప్పలా చూసుకుంటూ ఇంకా ముందుకు సాగాలని, తెలంగాణ రాష్ట్రంలో బిజెపి జెండా ఎగరాలంటూ చెప్పారు.

## జోనల్ మేనేజర్ పునీత్ కుమార్ కు ఘన స్వాగతం



**పాలమూరు మేజర్ న్యూస్ :** ఎల్ఐసి జోనల్ మేనేజర్ పునీత్ కుమార్ కు ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ మధు కుమార్ ఆధ్వర్యంలో అధికారులు, ఉద్యోగులు, ఏజెంట్లు ఘన స్వాగతం పలికారు. గురువారం ఎల్ఐసి మహబూబ్ నగర్ బ్రాంచ్ కార్యాలయ సందర్శనకు వచ్చిన సందర్భంగా న్యూ టౌన్ లోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ చౌరస్తా నుండి రైల్వే స్టేషన్ రోడ్డులోని ఎల్ఐసి కార్యాలయం వరకు బైక్ ర్యాలీ చేపట్టారు. పూల దండ లు వేసి, పుష్ప గుచ్చాలు, శాలువాలు కప్పి స్వాగతం పలికారు. ఎల్ ఐ సీ కార్యా లయం ఆవరణ లో జోనల్ బ్రాంచ్ మేనేజర్ కే సంధ్యారాణి , జోనల్ మార్కెటింగ్ మేనేజర్ ప్రసాద్ రావు, బ్రాంచ్ మేనేజర్ మధు కుమార్ తో కలిసి మొక్కలు నాటారు. అనంతరం కార్యాలయం ఉద్యోగులు సిబ్బందితో కలిసి ఫోటో దిగారు. కార్యక్రమంలో అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ కృష్ణ ప్రసాద్, ఎస్జి ఏ లు వీ.రాజేశ్వర్, కర్ణాకర్ గౌడ్, సత్యం, సాయిబాబా, ఉద్యోగులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల కేంద్రంలోని లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కాంగ్రెస్ నాయకులు అందజేశారు ఎమ్మెల్యే మెగా రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సత్య శీలారెడ్డి ఆదేశానుసారం అందజేశారు దాదాపు పది మందికి మంజూరయ్యాయి రెండు లక్షల 15 వేల రూపాయలు మంజూరు అయినట్లు తెలిపారు చెక్కులను కుటుంబాలకు అందజేశారు ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు శివన్న వనపర్తి జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ కొంకి వెంకటేష్ మేస్త్రి బాలయ్య జిల్లా యూత్ కాంగ్రెస్ ఆర్టీఐ చైర్మన్ కొంకి రమేష్ వెంకటయ్య చంద్రశేఖర్ బత్తుల శ్రీశైలం బి శాంతయ్య శ్రీరాములు కృష్ణయ్య రాములు బాలయ్య దానివల్ల నాగరాజు సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్ తదితరులున్నారు.

# అనవసర ఆరోపణలు కాదు ఆధారాలు ఉంటే చూపెట్టు..!

- నాకు గడువు ఇవ్వడం కాదు నేను అడిగే ప్రశ్నలకు పదిరోజుల్లో సమాధానం ఇవ్వు
- రోడ్డు విస్తరణ లో యాభై మీటర్లు చూపించిన
- జడ్చర్ల లో ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్యే లకు మధ్య నడుస్తున్న సవాళ్ల పర్వం




**జడ్చర్ల అర్బన్, మేజర్ న్యూస్ :** గత వారం రోజులుగా జడ్చర్ల నియోజక వర్గంలో ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ల మధ్య సవాల్ ప్రతి సవాళ్ల పర్వం కొనసాగుతుంది. వివరాల్లోకి వెళ్తే... గత నెలలో స్థానిక ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ఒక సమావేశం లో మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తన అక్క పేరుతో స్థానిక వంద పడకల ఆసుపత్రి సమీపంలో అసైన్డ్ భూమి రెండెకరాలు కొన్నారని ఆరోపించారు. ఇక సిగ్నల్ గడ్డ దగ్గర వేస్తున్న జాతీయ రహదారి విస్తరణలో కొందరు బి అర్ ఎస్ నాయకులకు మేలు చేసేందుకు యాభై మీటర్ల కంటే తక్కువగా చేపట్టారని పేర్కొన్నారు. అలాగే పాత బజార్ వైపు వెళ్లేందుకు రోడ్డు లేదని కల్వకుర్తి రోడ్డు నుంచి యూ టర్న్ తీసుకొని రావలసి వస్తుంది పేర్కొనడం తో పాటు అనేక ఆరోపణలు చేశారు. దీంతో గత వారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి రాజకీయాల్లోకి కుటుంబ సభ్యులను తీసుకురావడం సరికాదు అంటూనే తన అక్క పేరుమీద వంద పడకల ఆసుపత్రి దగ్గర రెండెకరాల పొలం ఎక్కడ ఉందో ఎమ్మెల్యే చూపించాలని సవాల్ విసిరారు. అంతటితో ఆగకుండా ప్రభుత్వ ఆసుపత్రి కోసం రెండెకరాల అసైన్డ్ భూమి నీ తన సొంత డబ్బుతో ప్రభుత్వానికి ఇప్పించి నిర్మించానని పేర్కొన్నారు. కానీ ఆసుపత్రి కుంటలో ఉన్నట్లు పేర్కొన్న ఎమ్మెల్యే మరి అక్కడెందుకు ఇన్సెటివ్ కేర్ నిర్మిస్తున్నారని ప్రశ్నించారు. ఆసుపత్రి ముందు మరో రెండు ఎకరాలు భూమి ఉందని ఎమ్మెల్యే కు చేతనైతే అది కొని కొత్తగా నిర్మిస్తున్న ఇన్సెంటివ్ కేర్ అక్కడ నిర్మించాలని అన్నారు. ఇక ఆసుపత్రికి రోడ్డు వేసేందుకు తన మేనల్లుడితో మాట్లాడి తన సొంత డబ్బులతో రోడ్డు వేస్తానని అన్నారు. అలాగే జాతీయ రహదారి విస్తరణ లో ఎక్కడ రోడ్డు యాభై మీటర్ల కంటే తక్కువగా లేదని ఉంటే అది ఏ పార్టీ నాయకుడి దైన సరే కూల్చి వేయాలని అన్నారు. దీంతో మరో సారి విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే అసైన్డ్ భూమి ఎన్ ఓ సి లెటర్ పదిరోజుల్లో చూపించాలని ప్రతి సవాల్ విసురుతూనే ఆయన కమెడియన్ బ్రహ్మానందం మాదిరిగా మాట్లాడాడు అని ఎద్దేవ చేశాడు. దీంతో ఆ విషయాన్ని తీవ్రంగా పరిగణించిన మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి బుధవారం జడ్చర్లలో నిర్మిస్తున్న జాతీయ రహదారి పై టేపుతో కొలిచి చూపించారు. అనంతరం మాట్లాడుతూ జడ్చర్లలో ఎవరు కమెడియన్ అయ్యారన్నది ప్రజలకు తెలుసునని అన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ లేనిపోని ఆరోపణలు చేస్తున్నాడనీ నివు నాకు గడువు ఇవ్వడం కాదు నేను అడిగే ప్రశ్నలకు పదిరోజుల్లో సమాధానం చెప్పాలని మరోసారి సవాల్ విసిరారు. అందులో తన అక్క పేరుతో అసైన్డ్ భూమి ఎక్కడ ఉందో చూపించాలని, బాలానగర్ గంగపూర్ బిటి రోడ్డు కు సంబంధించిన జీ ఓ ఎవరు తెచరో చూపించాలని, జాతీయ రహదారి యాభై ఫీట్ల కంటే ఎక్కడ తక్కువ ఎక్కడ ఉందో చూపించడంతో పాటు జాతీయ రహదారి అధికారులు ఎక్కడ నష్ట పరిహారం చెల్లించారో నిరూపించాలని డిమాండ్ చేశారు. అన్నికంటే ముఖ్యంగా రంగారెడ్డి గూడా గ్రామంలో దేవుడి మాన్యం పై ఆదాయ, వేయలతో పాటు అది ఎవరి ఆధీనంలో ఉందో పది రోజుల్లో శ్వేత పత్రం విడుదల చేయాలని సవాల్ చేశారు. తనకు చేత నైతే ఈ ఐదు ప్రశ్నలకు సమాధానం చెప్పాలని ఊరికే ఎల్ ఈ డి స్క్రీన్ లు పెట్టీ షో పుటప్ సమావేశాలు పెట్టీ ప్రజలను అనవసర గందరాళం పాలు చేయరాదని హితవు పలికారు.

## దంత నూర్ గ్రామం లో ఘనంగా ఇందిర మహిళ శక్తి సంబరాలు



**మదనాపురం మేజర్ న్యూస్:** మదనాపురం మండలం దంతనూరు గ్రామంలో ఘనంగా ఇందిరా మహిళా శక్తి సంబరాలు జరిగాయి. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకి పెద్దపీట వేయాలనే గట్టి సంకల్పంతో కోటి మంది మహిళలను కోటీశ్వర్లని చేయాలని కోరికతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు వడ్డీ లేని రుణాలను మహిళా సంఘాల కి విడుదల చేయడం జరిగింది..ఇంకా మహిళలకి ఉపాధి కల్పించే ఫుడ్ స్టాల్ లు పెట్టుకోవటానికి.ఆర్ టీ సి బస్సులు కొనుకొని అద్దెకి ఇవ్వడానికి.పెట్రోల్ బంక్ లు పెట్టుకోవటానికి వదిలేయకుండా రుణాలు ఇవ్వటం వలన మా మహిళలు అందరు చాలా సంతోషం వ్యక్తం చేశారు...గత ప్రభుత్వం మహిళలకి ఏమి చేయలేదు అని ఇప్పుడు మన రేవంతన్న వచ్చాక మహిళలకి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాడని పావలా వడ్డీ పైసలు వచ్చినందుకు సంతోషం వ్యక్తం చేశారు.. మదనాపురం మండలం లో దంతనూర్ గ్రామము లోన్స్ తీసుకుని రెగ్యులర్గా పెండింగ్ లేకుండా కట్టినందుకు మండల్ లో ఎక్కువ డబ్బులు దంతనూర్ గ్రామానికే ఎనిమిది లక్షల పైన వడ్డీ డబ్బులు పడినందుకు మాకు ఎంతో గర్వంగా ఉంది అని మహిళలు అన్నారు..మహిళల అభివృద్ధి అంటేనే కాంగ్రెస్..కాంగ్రెస్ అంటేనే మహిళల అభివృద్ధి అని మహిళా సంఘాల సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. మదనాపురం మండల మహిళా సమాఖ్యకు ఒక ఆర్ టి సి బస్ ఇచ్చినందుకు చాలా సంతోషం వ్యక్తం చేశారు..ఇంకా ముందు ముందు మాకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఎమ్మెల్యే జిఎంఆర్ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి ఉంటామని ఆనందం వ్యక్తం చేశారు .ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పావని,మహిళా సంఘాల సి. సీ.విజయలక్ష్మి,దంత నూర్ గ్రామసంఘం అధ్యక్షురాలు జ్యోతి,ఇంకా అన్ని సంఘాల సభ్యులుతదితరులు పాల్గొన్నారు.

## ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు స్వల్పంగా తగ్గిన వరద ప్రవాహం

**12 క్రస్ట్ గేట్లు ఎత్తి దిగువకు నీటి విడుదల**

**11 యూనిట్లలో కొనసాగుతున్న విద్యుత్ ఉత్పత్తి**



**ధరూర్ మేజర్ న్యూస్ :** జూరాల ప్రాజెక్టుకు ఎగువ నుంచి వస్తున్న వరద ప్రవాహం గురువారం స్వల్పంగా తగ్గి 1,07.000 క్యూసెక్కుల నీరు వస్తున్నట్లు పిజెపి అధికారులు తెలిపారు. స్పిల్ వే 12 గేట్ల ద్వారా 79,740 క్యూసెక్కుల నీటిని విద్యుత్ ఉత్పత్తి కోసం 29,220 క్యూసెక్కుల నీటిని ఆవిరిరూపంలో 44 క్యూసెక్కుల నీటిని బీమా లిఫ్ట్ వన్ ద్వారా 750 క్యూసెక్కుల నీటిని కోయిల్ సాగర్ ద్వారా 315 క్యూసెక్కుల నీటిని ఎడమ కాలువ ద్వారా 770 క్యూసెక్కుల నీటిని కుడి కాల్వ ద్వారా 460 క్యూసెక్కుల నీటిని ఆర్డీఎస్ లింకు కెనాల్ ద్వారా 150 క్యూసెక్కుల నీటిని సమాంతర కాలువ ద్వారా 600 క్యూసెక్కుల నీటిని బీమా లెఫ్ట్ టు ద్వారా 750 క్యూసెక్కుల నీటిని మొత్తం 1,13,199 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నట్టు అధికారులు తెలిపారు ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 9,657 టీఎంసీలు ప్రస్తుత నీటిమట్టం 7,480 టీఎంసీలుగా ఉన్నట్లు అధికారులు తెలిపారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య www.suryaa.com లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, భూత్పూర్, మూసాపేట, కౌకుంట్ల, రాజాపూర్
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757